TIMES OF VARTHA (19-01-2025)MADK_times of varha main (13-2).qxd 1/19/2025 5:31 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గూడూరు జనార్థన్ రెడ్డి

తెలుగు దినపత్రిక

తెలంగాణ ఆదివారం, 19 - జనవరి - 2025 సంపుటి : 16 సంచిక : 166 పేజీలు 08 వెల : 6/-


## రూ.3,500 కోట్లతో
# ఎస్‌టీటీ డేటా సెంటర్

- 100 మెగావాట్ల సామర్థ్యంతో ముచ్చర్లలో ఏర్పాటు
- సింగపూర్‌లో సీఎం రేవంత్ సమక్షంలో ఒప్పందం
- ఫ్యూచర్ సిటీ, మూసీ ప్రాజెక్టుకు సహకరిస్తామని
- హామీ ఇచ్చిన ఆ దేశ వాణిజ్య మంత్రి గ్రేస్ ఫు హైయిన్
- సెమీ కండక్టర్ల రంగంలో పెట్టుబడులు పెట్టండి
- పారిశ్రామికవేత్తల భేటీలో మంత్రి శ్రీధర్‌బాబు



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :


సొంత రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని, రాష్ట్ర అభివృద్ధిలో పాలుపంచుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సింగపూర్‌లో స్థిరపడ్డ ప్రవాస తెలంగాణ వాసులను కోరారు. సింగపూర్ పర్యటనలో ఉన్న ఆయన.. మంత్రి శ్రీధర్‌బాబు, ఉన్నతాధికారులతో కలిసి తెలంగాణ సాంస్కృతిక సంఘం ఏర్పాటుచేసిన మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమంలో శనివారం పాల్గొన్నారు. సింగపూర్ అభివృద్ధిలో తెలంగాణవాసుల భాగస్వామ్యం ఉండటం సంతోషంగా ఉందని పేర్కొన్న సీఎం.. పారిశ్రామిక అభివృద్ధిలో దేశంలోనే అగ్రస్థానంలో ఉన్న తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో భారీ పెట్టుబడి పెట్టేందుకు.. సింగపూర్ ప్రధాన కేంద్రంగా ప్రపంచవ్యాప్తంగా విస్తరించిన ఎస్టీ టెలీమీడియా సంసిద్ధత వ్యక్తం చేసింది. ఫోర్త్ సిటీ ముచ్చర్ల సమీపంలోని మీరాన్‌పేటలో డేటా సెంటర్ క్యాంపస్ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం (ఎంవోయూ) చేసుకుంది. సింగపూర్ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ నేతృత్వంలోని ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు, ఉన్నతాధికారుల బృందం శనివారం ఎస్టీ టెలీమీడియా ప్రధాన కార్యాలయాన్ని సందర్శించింది. ఎస్టీ టెలీమీడియాగ్రూప్ సీఈవో బ్రూనో లోపెజ్, ఇతర ఉన్నతాధికారులతో చర్చలు జరిపింది. ఈ సందర్భంగానే సంస్థ సీఈవో.. 100 మెగావాట్ల సామర్థ్యంతో కూడిన ఏఐ ఆధారిత డేటా సెంటర్‌ను

మిగతా 7లో..

# ఉగాదికి గద్దర్ అవార్డుల ప్రదానం

## సినీ రంగంలో ప్రపంచ గమ్యస్థానంగా హైదరాబాద్

అవార్డుల కమిటీ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

ఈ ఏడాది ఉగాది నుంచి ప్రతి ఏటా గద్దర్ తెలంగాణ చలనచిత్ర అవార్డులను ప్రదానం యాలని ప్రభుత్వం నిర్ణయించిందని, అందుకు తగిన విధంగా ఏర్పాట్లు పూర్తి చేయాలని అవార్డుల కమిటీ సభ్యులు, అధికారులకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సూచించారు. శనివారం సచివాలయంలో గద్దర్ అవార్డుల కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ.. తెలుగు భాషలో నిర్మించిన ఉత్తమ చిత్రాలను గుర్తించి, ప్రశంసిస్తూ అవార్డులను అందజేయనున్నట్లు తెలిపారు. జాతీయ సమైక్యత పెంపు, సాంస్కృతిక, విద్య, సామాజిక సంబంధిత చిత్రాలు, అత్యున్నత సాంకేతిక నైపుణ్యం, మానవతా విలువలతో కూడిన చిత్రాలను ప్రోత్సహించాలనే లక్ష్యంతో ఈ అవార్డులు ఇవ్వనున్నామని పేర్కొన్నారు. అవార్డుల పంపిణీ కార్యక్రమాన్ని జాతీయ స్థాయి కార్యక్రమాల తరహాలో నిర్వహించాలని సూచించారు. గద్దర్ ప్రతిష్ఠను పెంచేలా అవార్డుల లోగో ఉండాలన్నారు. సినిమా రంగంలో హైదరాబాద్‌ను ప్రపంచ గమ్యస్థానంగా మార్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు. గత పదేళ్లుగా రాష్ట్రాన్ని పాలించిన వారు చిత్ర పరిశ్రమను నిర్లక్ష్యం చేశారని, అవార్డుల ప్రదానం జరగలేదన్నారు. ఫీచర్ ఫిల్మ్‌లు, బాలల చిత్రాలు, తెలుగు సినిమాలపై పుస్తకాలు వంటి వివిధ విభాగాల కింద అవార్డులు ఇవ్వాలని సమావేశంలో నిర్ణయించారు. అవార్డుల్లో నగదు పురస్కారంతో పాటు ప్రశంసాపత్రాలను అందజేస్తారు. ఈ సమావేశంలో టీఎఫ్‌డీసీ చైర్మన్ దిల్ రాజు, ఎండీ హరీశ్, కమిటీ చైర్మన్ బి.నర్సింగ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తున్నాం

బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి..




5లో..

# కొత్త బస్సులు, సదుపాయాలపై దృష్టి

- కొత్తగా మరిన్ని డిపోలు, బస్‌స్టేషన్లు!
- ప్రస్తుతం ఉన్న వాటి విస్తరణకు చర్యలు
- ఆర్టీసీ బోర్డు సమావేశంలో నిర్ణయాలు : పొన్నం

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :



రాష్ట్రంలో పలు కొత్త బస్ డిపోలు, బస్ స్టేషన్లను నిర్మించడంతోపాటు ప్ర స్తుతం ఉన్న బస్ స్టేషన్ల విస్తరణకు చర్యలు చేపట్టాలని ఆర్టీసీ బోర్డు నిర్ణయించింది. బస్ భవన్‌లో శనివారం ఆర్టీసీ బోర్డు సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పలు అంశాలపై కీలక నిర్ణయాలు తీసుకున్నారు. అనంతరం రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్రంలో కొత్త డిపోల ఏర్పాటుతోపాటు ప్రస్తుతం ఉన్న 97 డిపోలు, బస్ స్టేషన్ల అభివృద్ధికి చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. మహాలక్ష్మి పథకంతో ఆర్టీసీ బస్సుల్లో రద్దీ పెరిగిందని, అందుకు అనుగుణంగా బస్‌స్టేషన్లను విస్తరిస్తామని చెప్పారు. కొత్త బస్సులను కొనుగోలు చేస్తామని, మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి పెడతామని తెలిపారు. కాగా, పెద్దపల్లిలో రూ.11.70 కోట్లు, ములుగు జిల్లా ఏటూరునాగారంలో రూ.6.28 కోట్లతో కొత్త బస్‌డిపోలు ఏర్పాటు చేయాలని బోర్డు సమావేశంలో నిర్ణయించారు. ములుగులో రూ.5.11 కోట్లు, హుజూర్‌నగర్‌లో రూ.3.75 కోట్లు, కోదాడ వద్ద రూ. 17.95 కోట్లు, మధిరలో రూ.10కోట్లు, ములుగు జిల్లా మంగపేటలో రూ.51లక్షలతో కొత్త బస్‌స్టేషన్లు నిర్మించేందుకు బోర్డు అనుమతించింది. అలాగే, పెద్దపల్లి జిల్లా మంథని బస్‌స్టేషన్‌ను రూ.95 లక్షలతో విస్తరించాలని నిర్ణయించింది. 'సరస్వతి పుష్కరాల' దృష్ట్యా కాళేశ్వరంలో ఆధునిక బస్‌స్టేషన్ నిర్మాణానికి రూ. 3.95 కోట్లు కేటాయిస్తూ బోర్డు అనుమతులిచ్చింది.

## వైద్య సేవలు అందించడంలో డాక్టర్లు చిత్తశుద్ధితో పనిచేయాలి

నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా



3లో..

# ప్రజలెవరూ ఆందోళన చెందవద్దు



- అర్హులందరికీ..ఇళ్లు, కార్డులు
- 21 నుంచి గ్రామసభల్లో దరఖాస్తులు.. ప్రజాపాలనలో వచ్చినవీ పరిగణనలోకి
- ఇళ్లు, కార్డుల జారీ నిరంతర ప్రక్రియ.. ప్రజలెవరూ ఆందోళన చెందవద్దు
- మంత్రులు ఉత్తమ్, తుమ్మల, పొంగులేటి

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

"అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్‌కార్డులు జారీ చేస్తాం. రేషన్‌కార్డుల జారీ, ఇందిరమ్మ ఇళ్ల పథకం నిరంతర ప్రక్రియ. చివరి లబ్ధిదారులను చేరేవరకు ఈ పథకం ఉంటుంది. దీనిపై ఎలాంటి ఆందోళన అవసరం లేదు" అని పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. ఈ నెల 21 నుంచి 24 వరకు నిర్వహించే గ్రామసభల్లో రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లకు దరఖాస్తులను స్వీకరిస్తామని చెప్పారు. దాంతోపాటు.. ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తులను కూడా పరిగణనలోకి తీసుకుంటామన్నారు. ఈ మేరకు జిల్లాల కలెక్టర్లకు ఆదేశాలు జారీచేశారు. ఈ రెండు అంశాలతోపాటు.. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, గ్రామసభల నిర్వహణ తదితర అంశాలపై శనివారం వారు సచివాలయం నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రస్తుతం ప్రచారంలో ఉన్న రేషన్ కార్డుల లబ్ధిదారుల ముసాయిదా జాబితా కులగణన(సామాజిక సర్వే) ఆధారంగా తయారు చేసిందని, ఇది తుది జాబితా కాదని స్పష్టం చేశారు. "ఈ నెల 26 నుంచి రాష్ట్ర ప్రభుత్వం నాలు సంక్షేమ పథకాలకు ప్రతిష్ఠాత్మకంగా శ్రీకారం చుట్టబోతోంది. వాటిపై 21 నుంచి జరిగే గ్రామసభల్లో ప్రజాభిప్రాయాన్ని సేకరించాలి. రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనలను కొన్ని విపక్షాలు తప్పుదోవ పట్టిస్తున్నాయి. అధికారులు ఆ ఉచ్చులో చిక్కుకోవద్దు. గ్రామసభల్లో రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇళ్లకు దరఖాస్తులను స్వీకరించాలి. ప్రజాపాలన సేవాకేంద్రాల ద్వారా కూడా దరఖాస్తులను తీసుకోవాలి" అని కలెక్టర్లను ఆదేశించారు. ఇప్పటికే ప్రజాపాలన సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి, అర్హులైన వారిని గుర్తించే ప్రక్రియ పురోగతిలో ఉందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం ఇళ్ల స్థలాలు ఉన్న వారి జాబితాను, లేనివారి వివరాలను గ్రామసభల్లో ప్రదర్శించాలని సూచించారు. వ్యవసాయ యోగ్యమైన ప్రతి భూమికి రైతు భరోసా అందిస్తామన్నారు. "వ్యవసాయ, రెవెన్యూ అధికారులు సంయుక్తంగా రైతు భరోసా లబ్ధిదారులను గుర్తించాలి. ఉపాధి హామీ పథకంలో కనీసం ఇరవై రోజుల పాటు కూలి పనికి వెళ్లిన వారికే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వర్తింపజేయాలి. కుటుంబంలోని మహిళల బ్యాంకు ఖాతాలకే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా మొత్తాన్ని బదిలీ చేస్తాం. ఇటీవల సమీప మునిసిపాలిటీల్లో కలిపిన 156 గ్రామాలకు సంబంధించిన 2023-24లో జరిగిన ఉపాధి హామీ పనుల జాబితాను పరిగణనలోకి తీసుకోవాలి" అని స్పష్టం చేశారు. కాగా, పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగిరెడ్డిని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అభినందించారు. శనివారం ఆయన గంగిరెడ్డికి ఫోన్ చేసి, బోర్డును సాధించిన రైతులు, ప్రజాప్రతినిధులకు అభినందనలు తెలిపారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

ఆదివారం,
19-01-2025



## తెలుగు ప్రజల ఆశాజ్యోతి ఎన్టీఆర్



### తేలుకుంట్ల, పసుపులేటి, ఏటుకూరి

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

తెలుగు ప్రజల ఆశాజ్యోతి స్వర్గీయ ఎన్టీ రామారావు అని మండల తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు తేలుకుంట శ్రీనివాసరావు, గ్రామ టిడిపి అధ్యక్షులు ఏటుకూరు రవి, పార్టీ నాయకులు పసుపులేటి శ్రీనివాసరావు కొనియాడినారు. మండల పరిధిలోని నాగులవంచ గ్రామంలో ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా విగ్రహానికి పూలదండలు వేసి నివాళులర్పించినారు. అనంతరం మిఠాయిలు పంపిణీ చేశారు .కార్యక్రమంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు పాల్గొన్నారు. వంకాయలపాటి లచ్చయ్య, బల్లి నాగేశ్వరరావు, దేశభైన నాగేశ్వరరావు, సామినేని బాబురావు ,ధర్మపురి వీర కోటి, కొమ్మినేని వెంకటేశ్వరరావు, కంచర్ల తిరపయ్య, రాంబాబు, మంగయ్య, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## డబ్బులకు డప్పులకు జరుగుతున్న పోరును విజయవంతం చేయాలి

### జిల్లా ఎమ్మార్పీఎస్ ఇంఛార్జి మంథని సామెల్ మాదిగ





టైమ్స్ ఆఫ్ వార్త - భిక్కనూరు

డబ్బులకు డప్పులకు జరుగుతున్న పోరులో తాడోపేడో తేల్చుకునేందుకు ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ వెయ్యి గొంతులు లక్ష డప్పుల కార్యక్రమాన్ని ఫిబ్రవరి 7న హైదరాబాద్‌లో ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిన బాధ్యత ప్రతి ఎమ్మార్పీఎస్ కార్యకర్తపై ఉందని ఎంఆర్‌పిఎస్ జిల్లా ఇంచార్జి మంథని సామెల్ మాదిగ అన్నారు. శనివారం కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఆర్ అండ్ బి అతిథి గృహంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో అయన మాట్లాడారు. ఈ నెల 25న కామారెడ్డి జిల్లాకు మందకృష్ణ మాదిగ రానున్నారని, దానికి తగిన ఏర్పాట్లు చేసుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. ఒక వర్గం నుండి మరో వర్గానికి జరుగుతున్న పోరులో తమ సత్తాను చాటి విజయవంతం విజయవంతం చేయాలన్నారు. గ్రామ గ్రామాలలో మాదిగలను చైతన్యవంతం చేయాలని సూచించారు. వెయ్యి గొంతులు లక్ష డప్పుల కార్యక్రమానికి ప్రతి ఒక్కరు భుజానికి ఒక డప్పు సంకన వేసుకొని సమావేశానికి హాజరు కావాలన్నారు. ఇప్పటివరకు మండలాలలో, నియోజకవర్గాలలో కార్యక్రమాలు నిర్వహించామని, పూర్తి కమిటీలను ఏర్పాటు చేసి, ఫిబ్రవరి 7న హైదరాబాద్ తరలించే విధంగా చూడాలన్నారు. ఇంటికొక్క డప్పు తీసుకొని యువకులను కదిలించే బాధ్యతలో నాయకులు చోరవ తీసుకోవాలని సూచించారు. మందకృష్ణ మాదిగ 30 సంవత్సరాలు కష్టపడి, మనమందరం 30 రోజులు కష్టపడి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బట్ట వెంకట్ రాములు, మహిళా అధ్యక్షురాలు లక్ష్మి, సీనియర్ నాయకులు కుంటోళ్ల యాదయ్య, గోరుగల్లు బాలరాజు, కొత్తల్ల యాదగిరి, బీఎస్పీ జిల్లా మాజీ అధ్యక్షులు బాలరాజు, గడ్డం సంపత్, సాయిలు, రమేష్, పురుషోత్తం, రాజనర్సయ్య, బట్టు నరేష్, దాకయ్య, గణేష్, భూపతి, తదితరులు పాల్గొన్నారు.

## భాగ్వన్ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక ఏకగ్రీవం..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ పట్టణంలోని భాగ్వన్ సంఘం నూతన కార్యవర్గాన్ని శనివారం ఏకగ్రవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులు మొహమ్మద్ కాజీమ్ , ఉపాధ్యక్షులు మొహమ్మద్ ఫాజిల్ , ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులుగా నియామకమైన మొహమ్మద్ కాజీమ్ కు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నూతన అధ్యక్షులు మాట్లాడుతూ నాపై నమ్మకంతో మల్లొకసారి భాగ్వన్ సంఘం అధ్యక్షులు గా ఎన్నుకున్నందుకు నియమించిన పెద్దమనుషులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. సంఘం అభివృద్దికి కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో మౌలానా, రషీద్, ఇస్మాయిల్, ఖదీర్, సిరాజ్, సదక్ అలీ, సలీం, జలీల్, మొయిన్, నసీమ్ సంఘం సభ్యులు పాల్గొన్నారు..

## ప్రైవేట్ హాస్పిటల్‌లో దోపిడీని అరికట్టాలి

### బీఎస్పీ జిల్లా ప్రధాన కార్యదర్శి మిరియాల నాగరాజు

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని




ఖమ్మం పట్టణ కేంద్రంగా జరుగుతున్న ప్రైవేట్ ఆస్పత్రిలో ఫీజు దోపిడిని అరికట్టడంలో ప్రభుత్వ అధికారులు విఫలమయ్యారని బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మిర్యాల నాగరాజు అన్నారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖమ్మం పట్టణానికి ఇతర జిల్లాల నుండి రోగులు వైద్యం నిమిత్తము ఆసుపత్రులకు వచ్చినప్పుడు ప్రైవేట్ యాజమాన్యాలు లక్షల రూపాయల్లో ఫీజులు వసూలు చేస్తున్నారని ప్రభుత్వ నియమ నిబంధనలకు విరుద్ధంగా పనిచేస్తున్నారని ఎక్కడ కూడా ప్రైవేట్ ఆస్పత్రులకు కనీసం పార్కింగ్ సరైన ల్యాబ్లు లేకుండా లక్షల రూపాయల్లో దండుకుంటున్నారని అంతర్ జిల్లాల నుంచి చిన్న రోగం వచ్చినా గాని పట్టణంలోనే ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకువచ్చి 60%-40% అనే విధంగా రోగి దగ్గర నుంచి వసూలు చేస్తున్నారని అందువల్ల ఖమ్మం పట్టణంలోని సందుకు ప్రైవేట్ ఆస్పత్రులు వెలుతున్నాయని దీనిపైన జిల్లా అధికారులకు ఎటువంటి పర్యవేక్షణ లేదని అదేవిధంగా డెలివరీ ల పేర్లతో, గర్భం గ్యారంటీ అంటూ అనేక డబ్బులను వసూలు చేస్తున్నారని ఇంత జరుగు తున్న డిఎంహెచ్ఓ పర్యవేక్షణ లేకపోవడం బాధాకరమని ఇదివరకు ముందు సిహెచ్సిలో పీహెచ్సీలో జిల్లా ప్రధాన ఆస్పత్రిలో అనేక డెలివరీలు జరిగాయని ఇప్పుడు డెలివరీ సంఖ్య తగ్గిందని వారన్నారు. దీనిపైన కలెక్టర్ స్పందించి ఫీజు దోపిడి అరికట్టి అదేవిధంగా ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు ఎక్కువ జరిగే విధంగా కృషి చేయాలని వారన్నారు . ఈ కార్యక్రమంలో పల్లెపోగు విజయ్ కుమార్, గంధం వంశీ, బచ్చలకూరి బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన లేక పక్షపాత అంటున్న నిర్వాశిత రేషన్ లబ్ధిదారులు

### బాదావత్ సురేష్ సేవాలాల్ సేన మండలాధ్యక్షులు

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి



చిన్న గూడూరు మండలం.మేగ్యాతండా గ్రామంలో నిర్వహించిన సర్వేలో భాగంగా ప్రజా పాలన లో రేషన్ కార్డు లేనివారు దరఖాస్తు చేసుకున్న వారి పేరు కాకుండ. బిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు మీసేవ లో ఆన్లైన్ చేసుకున్న వారి పేరే ఖరారు చేసి వాళ్లకే గుర్తించడంతో రేషన్ కార్డు లేని వారందరూ కలిసి సర్వేకు వచ్చినటువంటి అధికారులను ప్రజాపాలన లో ప్రభుత్వ పథకాలకు దరఖాస్తు లు స్వీకరించి నేడు చేస్తున్న సర్వేలో మాత్రం దరఖాస్తు దారుల వివరాలు లభ్యం కావడం లేదని ప్రజలు అధికారులని అడిగితే ని పెరు లేదని మొహం చాటేస్తున్నారు.గట్టిగా అడిగిన వారికి గత ప్రభుత్వం లో రేషన్ కార్డు కోసం అప్లై చేసుకున్న వివరాలే పోర్టల్ లో ఉన్నాయని తేల్చి చెప్పిన అధికారులు ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు చిరంజీవి బిఆర్ఎస్ నాయకులు బాదావత్ రాము తదితరులు

## మండల వ్యాప్తంగా ఘనంగా నందమూరి తారకరామారావు వర్ధంతి వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్



తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, ఏడు కోట్ల ప్రజల అభిమాన నటుడు, నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి వేడుకలను మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మండల కన్వీనర్ రావుట్ల సత్యనారాయణ అధ్యక్షతన వర్ధంతి వేడుకలను నిర్వహించారు. ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. పార్టీ జెండా ఆవిష్కరించి, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు అట్టడుగు వర్గాలకు న్యాయం చేయాలని తెలుగుదేశం పార్టీని స్థాపించి అన్ని వర్గాల వారికి రాజకీయ ప్రవేశం కల్పించడంతో పాటు, ప్రతి మనిషికి కూడు, గుడ్డ, నీడ కావాలని, ఎన్నో సంస్కరణలతో సుపరిపాలన అందించి ఎన్టీఆర్ తెలుగు వారి గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నందమూరి సత్యనారాయణ, సాదినేని హనుమంతరావు, మైనేని రవికుమార్, మరీదు బరకయ్య, బంధం రంగయ్య, మండేపూడి గోర్కే, బండి రామారావు,, ఏసు పోగు నాగేశ్వరరావు, మామిళ్ళ నరసింహారావు, బంధం అనిల్, మామిళ్ళ కొండ, పులగం హనుమంతరావు, దుగ్గి భద్రయ్య, గంగుల శ్రీను,కొంగర జగన్మోహన్ రావు,పాటి బండ్ల సుబ్బారావు,మోడేపల్లి శ్రీనివాసరావు, చావా హనుమంతరావు, కొమ్మినేని వెంకటేశ్వరరావు, రావుట్ల వెంకటాచారి,వంగల నాగేశ్వరరావు, గంగూరి రాఘవరావు, పంతంగి శ్రీనివాసరావు, చారి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా అన్నదానం

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్



తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారకరామారావుగారి 29వ వర్ధంతి సందర్భంగా మండల పరిధిలోని సీతా నగరం (పాలడుగు )గ్రామంలో వనమా. నాగేశ్వరరావు, హరిబాబు గార్ల సహకారం తో సుమారు 300 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ముందుగా పార్లమెంట్ అధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం గారు జెండా ఆవిష్కరణ చేసి ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం మండల కన్వీనర్ రావుట్ల సత్యనారాయణ, మైనేని రవికుమార్,గ్రామ శాఖ అధ్యక్షులు గుడారి. వెంకయ్య,బుర్రి. అమీద్ బాబు నల్లమోతు నాగేశ్వరరావు, చెంగల ముత్తయ్య ,శ్రీకాంత్, బొల్లం శీను, వెంకటేశ్వరరావు, నంబూరి చంద్రావు తదితరులు పాల్గొన్నారు.

## నందమూరికి నివాళులర్పించిన బిఆర్ఎస్ నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి ఘనంగా నివాళులర్పించిన టిఆర్ఎస్ జిల్లా నాయకులు మంకెన్ రమేష్ చింతకాని మండల పార్టీ కార్యదర్శి బొడ్డు వెంకట రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## లచ్చగూడెంలో నందమూరి వర్ధంతి

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



లచ్చగూడెంలో నందమూరి వర్ధంతి సందర్భంగా విగ్రహానికి పూలదండలు వేసి నివాళులర్పించి నారు. అనంతరం మిఠాయిలు పంపిణీ చేశారు. లచ్చగూడెం సొసైటీ డైరెక్టర్ తాత ప్రసాద్ రావు , మాజీ వైస్ ఎంపీపీ గురజాల హనుమంతరావు ,మాజీ సర్పంచ్ గురజాల ఝాన్సీ, ప్రవీణ్ కుమార్,మాజీ ఉపసర్పంచ్ మేకపోతుల సైదేశ్వర రావు ,టిడిపి సీనియర్ నాయకుడు గంట సత్యనారాయణ, గురిజాలచిన్న మాధవరావు, కార్యకర్తలు ,అభిమానులు పాల్గొన్నారు.

## యుగపురుషుని వర్ధంతి

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



చిన్నమండవ గ్రామ తెలుగుదేశం పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పర్చగాని గోపి గౌడ్, పర్చగాని తిరుపతి గౌడ్ , ఆధ్వర్యంలో ఘనం గా ఎన్టీఆర్ వర్ధంతి.కార్యక్రమం లో పర్చగాని వెంకటేశ్వర్లు గౌడ్,మరీదు రామకృష్ణ గౌడ్ పర్చగాని వెంకటేశ్వర్లు గౌడ్(రాములు గౌడ్), పర్చగాని కృష్ణ గౌడ్ . పర్చగాని సూరయ్య గౌడ్, మంద అంజయ్య గౌడ్, మరీదు భాస్కర్ రావు గౌడ్, షేక్ రంజాన్ ,పర్చగాని శంకరయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు సెల్ ఫోన్లు అందించిన ఎసైనాగుల్ మీరా

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



మండల పరిధి లోని వందనం, నామవరం గ్రామాలకు చెందిన వారు కొంతకాల క్రితం వారి సెల్ ఫోన్లు పోగొట్టుకొన్నారు. అనంతరం వారు పోలీసులకు ఫిర్యాదు చేయడం తో చింతకాని ఎసై నాగుల్ మీరా సూచనలతో రిషప్షన్ పోలీస్ సిబ్బంది మంద శిరీష సెల్ ఫోన్లను కనుగొన్నారు. అట్టి సెల్ ఫోన్లను బాధితులకు చింతకాని ఎసై నాగుల్ మీరా శనివారం అందజేశారు.

## విశాఖ స్టీల్ ప్లాంట్‌కు భారీ మొత్తంలో నిధులు కేటాయించడం పట్ల హర్షం

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ పట్టణంలో బాన్సువాడ బిజెపి పార్టీఆఫీసులో బిజెపి అసెంబ్లీ కన్వీనర్గుడుగుట్ల శ్రీనివాస్ ధన్యవాదాలు తెలిపారు. విశాఖ స్టీల్ ప్లాంట్ కు ప్యాకేజీ ప్రకటించినా కేంద్రానికి ధన్యావాదాలు ఇచ్చిన మాట ప్రకారం విశాఖ స్టీల్ ప్లాంట్ కు 11,440 కోట్ల భారీ ప్యాకేజీ ని కేంద్రం ప్రకటించింది. ప్యాకేజీ ప్రకటించినా దేశ ప్రధాని నరేంద్ర మోడీకి, కేంద్ర మంత్రి కూమారస్వామికి బాన్సువాడ నియోజకవర్గం తరుపున ధన్యావాదాలు తెలపడం జరిగింది.

## ముగిసిన నవోదయ పరీక్ష..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



ఉమ్మడి జిల్లాలో నవోదయ ప్రవేశ పరీక్ష పూర్తయినట్లు నిజాంసాగర్ నవోదయ పాఠశాల ప్రిన్సిపాల్ మానుమోహనన్ అని తెలిపారు. నిజాంబాద్ జిల్లాలో 14 ,కామారెడ్డి జిల్లాలో 14, కేంద్రాల్లో ఉదయం 11 గంటల 30 నిమిషాల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట ముప్పై నిమిషాల వరకు ప్రవేశ పరీక్ష కొనసాగింది. పరీక్ష కోసం 6040 మంది దరఖాస్తు చేసుకోగా, 3964 మంది విద్యార్థులు హాజరయ్యారు. బాన్సువాడ పట్టణంలోని కొనబాన్సువాడ, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నవోదయ పరీక్ష కేంద్రాలను డీఈఓ రాజు పరిశీలించారు. ఆయన వెంట ఎంఈఓ నాగేశ్వరరావు, తహసిల్దార్ వరప్రసాద్ ఉన్నారు.

TIMES OF VARTHA (19-01-2025)MADK_times of varha main (13-2).qxd 1/19/2025 5:31 AM Page 3



జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
ఆదివారం,
19-01-2025



# వైద్య సేవలు అందించడంలో డాక్టర్లు చిత్తశుద్ధితో పని చేయాలి

**నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ప్రజలకు వైద్య సేవలు అందించడంలో సంబంధిత డాక్టర్లు చిత్తశుద్ధితో పనిచేయాలని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్త సూచించారు. సుభాష్ నగర్ లోని అర్బన్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన జిల్లా వైద్య శాఖ అధికారులతో సమీక్షా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్బన్ నియోజకవర్గంలో ఉన్న ఏడు ప్రైమరీ హెల్త్ సెంటర్ లలో వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటు ప్రజలకు కావలిసిన చికిత్స, మందులు అందించాలని సూచించారు. అర్బన్ లో బస్తీ దవాఖానాల తీరు పై ఎమ్మెల్యే అసహనం వ్యక్తం చేసారు. డాక్టర్స్, సిబ్బంది ఉన్నప్పటికీ దావఖానకు వచ్చే రోగులను పట్టించుకోవడం లేదని, మందులు ఇవ్వకుండా రికార్డులో మాత్రం లెక్కలు అధికంగా ఉండటం పై మండిపడ్డారు.

ఈ మధ్య కాలంలో ఓ బస్తీ దవాఖాన తనిఖీ చేసిన అంశాలను గుర్తు చేసారు. అటువంటి పరిస్థితులు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్య అధికారిని ఆదేశించారు. ప్రైమరి, బస్తీ దావఖానా సెంటర్ల డాక్టర్స్ చిత్త శుద్ధితో ప్రజలకు వైద్య సేవలు అందించాలని సూచించారు. పేదలకు అందాల్సిన వైద్య సేవల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయి అని తెలియజేసారు. ఇందులో భాగంగా ప్రైమరి హెల్త్ సెంటర్ లలో టాయిలెట్స్, మౌలిక సౌకర్యాల ఇబ్బంది ఉందని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ రాజశ్రీ ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. స్పందించిన ఎమ్మెల్యే వీలైనంత త్వరలో వాటిని పరిష్కరిస్తాని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ అంజన, డీఎస్ఓ డాక్టర్ నాగరాజు, ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ రాజు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక అక్షరాస్యత, సైబర్ మోసాలపై అవగాహన



టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్

సదాశివనగర్ మండలం కుప్రియాల్ గ్రామంలో శనివారం సి ఎఫ్ ఎల్ (ఎస్ ఎస్ టి) స్వచ్ఛంద సేవా సంస్థ, కెనరా బ్యాంక్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ బీమా పథకాలపై, బ్యాంకింగ్ సేవలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. సైబర్ మోసాల పై పోలీసులు అవగాహన కల్పించారు. ఆర్బిఐ క్యాలెండర్ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ నరసయ్య, అడ్లూరు ఎల్లారెడ్డి తెలంగాణ బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ రాజగోపాల్, గ్రామ పంచాయతీ కార్యదర్శి గణేష్, మాజీ సర్పంచ్ సాయి రెడ్డి, కారోబార్ భూపాల్ రెడ్డి, రాజశేఖర్, మోహన్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# సింగపూర్నగరంలో శ్రీవెంకటేశ్వరస్వామిని దర్శించుకున్న పోచారం కుటుంబ సభ్యులు

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



సింగపూర్ నగరంలో శ్రీ భూమి దేవి సమేత శ్రీ శ్రీనివాస పెరుమాళ్ ఆలయంలో శ్రీ వేంక టేశ్వర స్వామి వారినికుటుంబసమేతంగాశనివారం దర్శించు కున్న తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి - పుష్పమ్మ దంపతులు, ఉమ్మడి నిజామాబాద్ డిసిసిబి మాజీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి - సోనీరెడ్డిదంపతులు. వారి వెంట పోచారం శ్రీనివాస్ రెడ్డి కుటుంబ సభ్యులు, తదితరులున్నారు.

# వ్యక్తిగతంగా దూషిస్తే ఖబర్దార్..



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

నిన్న వర్ని మండల కేంద్రంలో గులాబీ కాంగ్రెస్ నాయకులు మీడియా సమావేశంలో మాజీ ఉమ్మడి రాష్ట్ర ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు యలమంచిలి శ్రీనివాసరావు పై చేసిన అనుచిత వ్యాఖ్యలను తిప్పికొడుతూ మీడియా సమావేశంనిర్వహించిన వర్ని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులున్నారు.

# 21 నుంచి ప్రత్యేక నిర్ధారణ శిబిరాలు..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

కామారెడ్డి జిల్లాలోని దివ్యాంగులకు సహాయ ఉపకరణాలు అందించుటకు నియోజకవర్గాల వారీగా ప్రత్యేక నిర్ధారణశిబిరాలునిర్వహించనున్నట్లు కామారెడ్డి జిల్లా వెల్ఫేర్ అధికారి ప్రమీల శనివారం తెలిపారు. ఈనెల 21న కామారెడ్డి, 22న ఎల్లారెడ్డి, 23న జుక్కల్ ,24న బాన్సు వాడ నియోజకవర్గం శిబిరాలు ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. ఈ క్యాంపు హాజరయ్యే వారు సంబంధిత పత్రాలతో ఉదయం 9 గంటల 30 నిమిషాలకు హాజరు కావాలని సూచించారు. ఆసక్తి, అర్హత, కలిగిన దివ్యాంగులు ఈ శిబిరాలను సద్వినియంచేసుకోవాలని ఆమె కోరారు.

# ద్వితీయ బహుమతి పొందిన జిల్లా వాసి




టైమ్స్ ఆఫ్ వార్త - భిక్కనూరు

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని సోనాలిక ట్రాక్టర్ షో రూమ్ లో జువ్వాడి గ్రామానికి చెందిన లక్ష్మణ్ రావు సోనాలిక ట్రాక్టర్ ను దసరా, దీపావళి ఆఫర్ లో కొనుగోలు చేసారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో సోనాలిక షో రూమ్ లలో లక్కీ డ్రా లో కామారెడ్డి జిల్లా వాసికి ద్వితీయ బహుమతిగా కారు డ్రాలో గెలుపొందారు. కామారెడ్డి జిల్లా సిరిసిల్ల రోడ్ లోని షో రూమ్ మేనేజింగ్ డైరెక్టర్ జె సుధాకర్ రెడ్డి, బ్రాంచ్ మేనేజర్ బి శంకర్ జువ్వాడి గ్రామస్తుడు లకిడే లక్ష్మణరావు టాటా పంచ్ కారు గెలుపొందినందుకు కారు యొక్క తాళాలు అందజేసి, శాలువా తో సన్మానం చేసారు. ఈ సందర్భంగా లక్ష్మణరావు కారును గెలుపొందినందుకు చాలా సంతోషం వ్యక్తం చేసారు.

# క్రీడలు ఒత్తిడి నుంచి ఉపశమనం కలిగిస్తాయి

**జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల**





టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

వృత్తిరీత్యా పని విధానంలో పడి ఆటపాటలకు దూరం అయిన పరిస్థితులలో మానసిక ఒత్తిడి నుంచి బయటపడాలంటే క్రీడల్లో ప్రాతినిధ్యం వహించాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల అన్నారు. ఆటలతో శారీరక, మానసిక పునరుత్తేజానికి వీలు కలిగి శరీరదృఢత్వం చేకూరుతుందని ఆమె తెలిపారు. నిజామాబాద్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రిపబ్లిక్ దినోత్సవాలలో భాగంగా న్యాయవాదులు, న్యాయమూర్తుల క్రీడా కార్యక్రమాలను నిజామాబాద్ నగరంలోని కంటేశ్వర్ లో గల పాలిటెక్నిక్ గ్రౌండ్ లో శనివారం మొదటి రోజున న్యాయవాదుల క్రికెట్ పోటీలను లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రతి వ్యక్తి ఏదొఒక పనిచేసి అలసిపోతాడని క్రీడలతో అలసటను, శారీరక శ్రమను మరిచి నూతనోత్తేజాన్ని చేకూర్చు కుంటాడని పేర్కొన్నారు. న్యాయవాదులు, న్యాయమూర్తులు వారివారి వృత్తులలో ఎంతో ఒత్తిడికి లోనవుతారని, ఆటలతో అవన్నీ దూరం అవుతాయని అన్నారు.

బార్ అధ్యక్షుడు మల్లెపూల జగన్ మోహన్ గౌడ్ మాట్లాడుతూ 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా వివిధ రకాల క్రీడలను నిర్వహించడం జరుగుతున్నదని తెలిపారు. ప్రతి వారిలో ఉన్న క్రీడా నైపుణ్యాలను ప్రదర్శించే వెలుసుబాటు క్రీడాపోటీలతో బయటపడుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యుదు మంథని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ఆడుతూ పాడుతూ ఆటలాడితే వచ్చేది వెల కట్టలేని ఆనందమేనని అన్నారు. కార్యక్రమంలో అదనపు జిల్లాజడ్జి శ్రీనివాస్, సీనియర్ సివిల్ జడ్జి శ్రీకాంత్ బాబు, జూనియర్ సివిల్ జడ్జి హరి కుమార్, బార్ ఉపాధ్యక్షుడు రాజు, ప్రధాన కార్యదర్శి వసంత్ రావు, కార్యదర్శి సురేష్ దొన్పల్, క్రీడల కార్యదర్శి పిల్లి శ్రీకాంత్, కోశాధికారి దీపక్, న్యాయవాదులు మానిక్ రాజు, కవిత రెడ్డి, ఎర్రం విగ్నేష్, రణదీశ్ శర్మ, రవి ప్రసాద్, తుకారాం తదితరులు పాల్గొన్నారు.

## మ్యాచ్ ల వివరాలు ఈ విధంగా ఉన్నాయి..

క్రికెట్ పోటీలలో విజేత ప్రెసిడెంట్ లెవెన్ మొత్తం నాలుగు జట్లు పాల్గొనగా ఎ టీం మొత్తం పదిహేను ఓవర్లకు 133 పరుగులు చేశారు. తరువాత బ్యాటింగ్ చేసిన బి టీం 14ఓవర్లలోనే 134 పరుగులు చేసి విజయం సాధించింది. సి టీం మొదట బ్యాటింగ్ చేసి 8 వికెట్లు నష్టపోయి 152 పరుగులు చేసింది. తరువాత బ్యాటింగ్ చేసిన డి టీం 151 పరుగులు మాత్రమే చేసి పరాజయం పాలయ్యారు. ఎ టీం, సి టీం జట్లు ఫైనల్ కు చేరుకొన్నాయి. జగన్ మోహన్ గౌడ్ నాయకత్వంలోని ఎ టీం మొత్తం15 ఓవర్లకు రెండు వికెట్లు నష్టపోయి 187 పరుగులు చేసింది. తరువాత బ్యాటింగ్ దిగిన తులసి దాస్ కెప్టెన్సీ లోని సి టీం 15 ఓవర్లలో నాలుగు వికెట్లు నష్టపోయి 183 పరుగులు మాత్రమే చేసి ఎ టీం చేతిలో ఓడిపోయింది.

# విశాఖ స్టీల్ ప్లాంట్‌కు భారీ నిధులు కేటాయించిన మోడీకి ధన్యవాదములు

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



రివైవల్ ప్యాకేజ్ కింద నిధులను కేటాయించడం జరిగింది ఈ నిర్ణయం తక్షణమే అమల్లోకి వస్తుంది ఇది చరిత్రక ఘట్టం విశాఖ స్టీల్ ప్లాంట్ కు కేంద్ర ప్రభుత్వం ఊపిరి పోసింది రివైవల్ ప్యాకేజీ కింద 11440 కోట్లు కేటాయించింది పై కేంద్రమంత్రి అశ్విని వైష్ణవి తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోధీ ఆధ్వర్యంలో జరిగిన ఆర్థిక వ్యవహారాల కాబినెట్ కమిటీ ఈ ప్యాకేజీకి ఆమోదంతెలిపింది .ఇది భారీ పునరుద్ధరణ ప్యాకేజీ త్వరలో రెండు బ్లాస్టు పార్నసులు ప్రారంభం అవుతాయి ముడి సరుకు కోసం ఎన్ఎండిఎస్ తో చర్చలు జరుగుతున్నాయి. ప్లాంట్ పూర్తిస్థాయి ఉత్పాదనతో లాభాల బాట పట్టేందుకు ఈ ప్యాకేజీ ఉపయోగపడుతుంది. వికసిత్ భారత్ లో భాగంగానే నిధులు కేటాయించడం జరిగింది కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ కి, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ కి, భారీ పరిశ్రమల శాఖ మంత్రి కుమారస్వామి కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతున్నాము.

# కేజీబీవీ నాన్ టీచింగ్, వర్కర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎం. సుధాకర్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



ప్రగతిశీల కేజీబీవీ నాన్ టీచింగ్, వర్కర్స్ అసోసియేషన్ రాష్ట్ర నిర్మాణ జనరల్ బాడీ సమావేశం హైదరాబాద్ లోని విద్యానగర్, మార్బ్ భవన్ లో జరిగింది. ఈ సందర్భంగా నూతన రాష్ట్ర కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నిజామాబాద్ జిల్లాకు చెందిన ఎం. సుధాకర్ ఎన్నికయ్యారు. రాష్ట్ర ఆఫీస్ బేరర్లుగా ఉమ్మడి జిల్లా నుంచి బి. ఈశ్వరి, శశికళ, హేమలత, రాష్ట్ర కమిటీ సభ్యులుగా సుమలత, సునీత ఎన్నిక య్యారన్నారు. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. సుధాకర్ మాట్లాడుతూ.. కేజీబీవీ నాన్ టీచింగ్ వర్కర్లకు కనీస వేతనాలు అమలు చేయాలన్నారు. ఉద్యోగ, ఆరోగ్య భద్రత కల్పించాలన్నారు. ఖాళీ పోస్టులను భర్తీ చేయాలన్నారు. వీక్లీ ఆఫ్ అమలు చేసి, పని భారం తగ్గించాలన్నారు. మరణించిన వారికి ఎక్స్ గ్రేషియా, పదవీ విరమణ చేసిన వారికి రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలన్నారు. ప్రభుత్వం హామీ ఇచ్చిన మేరకు రెగ్యులరైజ్ చెయ్యాలన్నారు. కేజీబీవీ సర్వీసుకు ప్రభుత్వ ఉద్యోగాల్లో వెయిటేజి ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# డబ్బులకు డప్పులకు జరుగుతున్న పోరును విజయవంతం చేయాలి..

**జిల్లా ఎమ్మార్పీఎస్ ఇంచార్జ్ మంథని సామెల్ మాదిగ**



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

డబ్బులకు డప్పులకు జరుగుతున్న పోరులో తాడోపేడో తేల్చుకునేందుకే ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ వెయ్యి గొంతులు లక్ష డప్పుల కార్యక్రమాన్ని ఫిబ్రవరి 7న ఏర్పాటు చేయడం జరిగిందని. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిన బాధ్యత ప్రతి ఎమ్మార్పీఎస్ కార్యకర్తపై ఉందని జిల్లా ఎమ్మార్పీఎస్ ఇన్చార్జి మంథని సామెల్ మాదిగ అన్నారు. శనివారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఏర్పాటుచేసిన ముఖ్య కార్యకర్తల సన్నాహ సమావేశాలలో ఆయన మాట్లాడారు. ఈ నెల 25న కామారెడ్డి జిల్లాకు మందకృష్ణ మాదిగ రానున్నారని, దానికి తగిన ఏర్పాట్లు చేసుకోవాల్సిన బాధ్యత మన అందరి పైన ఉందని అన్నారు. ఒక వర్గం నుండి మరో వర్గానికి జరుగుతున్న పోరులో తమ సత్తాను చాటి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయుటకు గ్రామ గ్రామాలలో మాదిగలను చైతన్యవంతం చేయాలని సూచించారు. లక్ష డప్పులు వెయ్యి గొంతుల కార్యక్రమానికి ప్రతి ఒక భుజానికి ఒక డప్పు సంకన వేసుకొని సమావేశానికి హాజరైవిజయవంతం చేయాలన్నారు. ఈపాటికి మండలాలలో నియోజకవర్గాలలో సన్నాహ కార్యక్రమాలు నిర్వహించామని ఇంకా పూర్తి కమిటీలను ఏర్పాటు చేసి ఫిబ్రవరి 7న పూర్తిగా కమిటీలు ఏర్పాటుచేసి హైదరాబాద్ తరలించే విధంగా చూడాలని అన్నారు. ఇంటికొక్క డప్పు తీసుకొని యువకులను కదిలించే బాధ్యతలో సైతం నాయకులు చోరువ తీసుకోవాలని సూచించారు. మాదిగ మాదిగ ఉపకాలాలను సైతం కదిలించే విధంగా ముఖ్య నాయకులు ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకోవాల్సిన అవసరం ఉందని బాధ్యతలు తీసుకొని ఉప కులాలను సైతం బలోపేతం చేసే విధంగా కృషి చేయాలని అన్నారు. మందకృష్ణ మాదిగ 30 సంవత్సరాలు కష్టపడ్డాడు మనమందరం 30 రోజుల కష్టపడి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో భాగస్వామ్యం కావాలని కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బట్టు వెంకట్ రాములు మహిళా అధ్యక్షురాలు లక్ష్మి, ఎం ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు మెక్కా సాయి, సీనియర్ నాయకులు కుంటోళ్ల యాదయ్య, గోరుగల్లు బాలరాజు, కొత్తల్ల యాదగిరి, బీఎస్పీ జిల్లా మాజీ అధ్యక్షులు బాలరాజు, గడ్డం సంపత్,సాయిలు,రమేష్ పురుషోత్తం, రాజనర్సయ్య, బట్టు నరేష్, దాకయ్య, గణేష్ ,భూపతి, తదితరులు, పాల్గొన్నారు.

TIMES OF VARTHA (19-01-2025)MADK_times of varha main (13-2).qxd 1/19/2025 5:31 AM Page 4



## అంకాపూర్‌లో రాష్ట్రస్థాయి
# కబడ్డీ టోర్నీ నిర్వహించేందుకు సహకారం అందిస్తా

**జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి**

**విజయవంతంగా ముగిసిన అంకాపూర్ వీడిసి ఆహ్వాన కబడ్డీ టోర్నమెంట్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

పండుగ వాతావరణం లో నిర్వహించిన కబడ్డీ టోర్నమెంట్ అంకాపూర్ గ్రామంలో నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని, భవిష్యత్తులో ఇదే గ్రామంలో రాష్ట్రస్థాయి పోటీలను నిర్వహించేందుకు తన వంతు సహాయ సహకారాలను అందిస్తానని జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి అన్నారు. సంక్రాంతి పండగ సందర్భంగా అంకాపూర్ గ్రామములో గత రెండు రోజులుగా జరిగిన కబడ్డీ పోటీలు విజయవంతంగా ముగిశాయి. ఈ ఈ పోటీల ముగింపు కార్యక్రమానికి జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కబడ్డీ క్రీడ పోటీలు అంకాపూర్ గ్రామంలో నిర్వహించడం ఆనందంగా ఉందని, ఈ పోటీలు నిర్వహించిన విడిసి ప్రెసిడెంట్ మోహన్ రెడ్డి, ఖాతాదార్ సాగర్, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులను అభినందించారు. భవిష్యత్తులో అంకాపూర్ గ్రామంలో రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించటానికి అన్ని రకాల సహకరిస్తానని తెలిపారు. ఈ పోటీలకు ఆర్గనైజింగ్ సెక్రెటరీగా ఉంటూ ఇంత విజయవంతం కావడానికి బాధ్యత వహించిన స్థానిక వ్యాయామ ఉపాధ్యాయుడు మట్ట రాజేందర్ ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎన్నారై లచ్చ గౌడ్, నిజాంబాద్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కే. గంగాధర్ రెడ్డి, అంకాపూర్ గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మోహన్ రెడ్డి, ఖాతాదారు సాగర్, విడిసి సభ్యులు, ఆర్గనైజర్ సెక్రెటరీ రాజేందర్, కోకిల నాగరాజు, పిడి పవన్, జాతీయ క్రీడాకారుడు రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.





**విన్నర్ కొత్తపల్లి, రన్నర్ వేల్పూర్ జట్లు**

అంకాపూర్ విలేజ్ డెవలప్మెంట్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి ఆహ్వాన కబడ్డీ పోటీలో గెలుపొందిన విజేతలకు ముఖ్య అతిధుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఇందులో భాగంగా టోర్నమెంట్ లో కొత్తపల్లి జట్టు విన్నర్ గా, వేల్పూర్ జట్టు రన్నర్ అప్ గా నిలిచింది. మూడవ స్థానంలో అమ్రాద్ జట్టు, నాల్గవ స్థానంలో సుర్బిర్యల్ జట్టుకు బహుమతులు అందించారు. అదేవిధంగా ట్రోఫీలతోపాటు నగదు ప్రోత్సాహక పురస్కారాలను అందించారు.

## ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ అధినేత ఎన్టీ రామారావు వర్ధంతిని ఎడపల్లి మండలం జైతాపూర్ గ్రామంలో ఎన్టిఆర్ అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈమేరకు జైతాపూర్ సొసైటీ చైర్మన్ కరటూరి సత్యనారాయణతో పాటు పలువురు ఎన్టీఆర్ అభిమానులు గ్రామంలోని ప్రధాన కూడలిలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రజలకు రాజకీయాలు అంటే ఏమిటో తెలిసేలా చేసింది ఎన్టి రామారావు అని,తెలుగు దేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఎన్నో పథకాల ద్వారా ఎన్నో సేవలు అందించా దన్నారు. హైదరాబాద్ ట్యాంక్ బండ్ పై తెలంగాణ సాంస్కృతిని ప్రతి బంబించేలా విగ్రహాల ఏర్పాటు చేసిన మహాను బావుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జైతాపూర్ గ్రామస్తులు రామాంజనేయ చౌదరి,కరటూరి కృష్ణారావు, సత్యనారాయణ, గ్రామస్తులు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన మున్సిపల్ కార్పొరేషన్ సర్వసభ్య సమావేశం

**అభివృద్ధిలో భాగస్వాములైన ప్రజాప్రతినిధులకు, అధికారులకు కృతజ్ఞతలు తెలిపిన మేయర్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



నిజామాబాద్ మున్సిపల్ కార్యాలయంలోని కౌన్సిల్ హాల్ లో మేయర్ అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశం ముగిసింది. ఈ సమావేశానికి నగర ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ, డిప్యూటీ మేయర్ ఇద్రిస్ ఖాన్, మున్సిపల్ కమిషనర్ దిలీప్ కుమార్, కార్పొరేటర్లు, మున్సిపల్ ఆదికారులు హాజరయ్యారు. ఈ సమావేశములో గత 5 సంవత్సరాల కాలంలో జరిగిన అభివృద్ధిని మేయర్ క్లుప్తంగా ప్రస్తావించి ఈ అభివృద్ధిలో భాగస్వాములైన మాజీ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తకు, ప్రస్తుత అర్బన్ ఎమ్మెల్యే దన్ పాల్ సూర్యనారాయణకు, మాజీ ఎమ్మెల్సిలు, ఎంపీ, కార్పొరేటర్లు, ఆదికారులకు ధన్యవాదములు తెలిపారు. సమావేశములో 39 అంశాలను ప్రవేశపెట్టిన సభ్యుల మద్దతుతో ఆమోదం పొందినట్లు మేయర్ తెలిపారు.

## సర్వే పకడ్బందీగా నిర్వహించాలి

**అడిషనల్ కలెక్టర్ అంకిత్...**



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలకు సంబందించిన సర్వేను ఆయా మండల,గ్రామస్థాయి అధికారులు పకడ్బందీగా నిర్వహించాలని అడిషనల్ కలెక్టర్ అంకిత్ పేర్కొన్నారు. ఎడపల్లి మండల కేంద్రంలో నిర్వహిస్తున్న పలుసంక్షేమ పథకాలకు సంబంధించిన సర్వేను శనివారం అడిషనల్ కలెక్టర్ అంకిత్ పరిశీలించారు. గృహ యజమానులను ప్రభుత్వం అంది స్తున్న పథకాల గురించి అదనపు కలెక్టర్ వారిని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం మంజూరు చేస్తున్న రేషన్ కార్డులు, ఉపాధి హామీ ఆత్మీయ భరోసా,రైతు భరోసా వంటి పలు పథకాల అమలుపై స్థానిక అధికారులు చేపడుతున్న సర్వే వివరాలను ఆయన పరిశీలించారు. ప్రభుత్వం మంజూరు చేస్తున్న సంక్షేమ పథకాలకు లబ్దిదారుల ఎంపిక, వివరాలు పక్కాగా ఉండాలని,ఎలాంటి తప్పిదాలు లేకుండా సర్వే పకడ్బందిగా చేపట్టాలని కలెక్టర్ ఎంపిడివో, పంచాయతీ కార్యదర్శిలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శంకర్,కార్యదర్శి నాగరాజు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## రేషన్ కార్డ్‌ల సర్వే పారదర్శకంగా నిర్వహించాలి...



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణంలో జరుగుతున్న రేషన్ కార్డుల సర్వేను జిల్లా అదనపు కలెక్టర్ అంకిత్ శనివారం పరిశీలించారు. పట్టణంలోని 11,25 వార్డులలో జరుగుతున్న సర్వేను క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలించారు. సర్వేలో ఎటువంటి ఇబ్బందులు ఉన్న వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు రావాలని సిబ్బందికి సూచించారు. ఆయన వెంట సబ్ కలెక్టర్ వికాస్ మహతో, మున్సిపల్ కమిషనర్ వెంకటనారాయణ ఉన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్

ఘనంగా మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ అధినేత ఎన్టీ రామారావు వర్ధంతిని, మాక్లూర్ మండల కల్లడి గ్రామంలో ఎన్టిఆర్ యూత్ సభ్యులు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. అయనచిత్రాటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఎన్ టీ ఆర్ అమర్ హై అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భముగా సంఘం అధ్యక్షులు , బండారి శ్రీను .మాట్లాడుతూ, ఉమ్మడిరాష్ట్రం ఆంధ్రప్రదేశ్ ,తెలుగు దేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు పేదలకు ఎన్నో పథకాల ప్రవేశపెట్టి, పేదల పెన్నిధిగా జనం గిండెల్లో నిలిచారని అన్నారు. కార్యక్రమంలో బండారి శ్రీను తో పాటు యాద గౌడ్, చిన్నన్న, నర్సన్న, రామ గౌడ్,రాజన్న, నర్సిమ్ములు, ఎన్ టి ఆర్ అభి మానులు పాల్గొన్నారు



## క్రీడలతో శారీరక, మానసిక ఆరోగ్యం

**ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్



క్రీడల్లో పాల్గొనడం వల్ల శారీరిక, మానసిక ఆరోగ్యం మెరుగవుతుందని ఆర్మూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి అన్నారు. సంక్రాంతి సంబరాల్లో భాగంగా ప్రతి సంవత్సరం అంకాపూర్ లో గత ఐదు సంవత్సరాలుగా నిర్వహిస్తున్న ఈ పోటీలను ఈ సంవత్సరం ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సారి ఓపెన్ టు ఆల్ విభాగంలో కబడ్డీ టోర్నమెంట్ నిర్వహించారు. దీనికిగాను ఈ క్రీడల ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభోత్సవం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రీడాకారుల గెలుపు ఓటమిలో సహజమని, క్రీడల వల్ల శారీరక మానసిక ఆరోగ్యాలు కలగజేస్తాయన్నారు. కాబట్టి జీవితంలో క్రీడలను ఒక భాగంగా ఎంచుకోవాలని సూచించారు. క్రీడాకారులకు ఎటువంటి అవసరాలు ఉన్న తన వంతు సహకారం అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు, ఫిజికల్ డైరెక్టర్లు మల్లేష్ గౌడ్, జెడి రాజేశ్వర్, సంగీతరావు, గంగ మోహన్, రాజ్ కుమార్, అనిల్, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు...

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 29వ వర్ధంతిని బుధవారం బోధన్ పట్టణంలో ఎన్టీఆర్ అభిమాన సంఘం ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు, అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. మున్సిపల్ కౌన్సిలర్ శరత్ రెడ్డి రక్తదాన శిబిరంలో పాల్గొని రక్త దానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగు జాతి ఖ్యాతిని ఖండాంతరాలుగా వ్యాపింపజేసిన నేత అని, రాజకీయాలకు కొత్త నిర్వచనం చెప్పిన ఎన్టీఆర్ తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతినిధిగా ఖ్యాతి గడించారని,ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పాటుబడిన మహానేత ఎన్టీఆర్ అని, ఆయన ఎప్పటికీ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ అభిమాన సంఘం అధ్యక్షులు శివన్నారాయణ, ఉపాధ్యక్షులు కోట గోపాల్, కృష్ణారెడ్డి ,వెంకటేశ్వరరావు, రావెళ్ళ శ్రీనివాస్, న్యాయవాది హనుమంతరావు ,పివి సుబ్బారావు ,అప్పారావు, వెలగ తిలక్ ,కాకతీయ చారిటబుల్ ట్రస్ట్ కార్యదర్శి హరినాథ్ బాబు ,రవీందర్ ,దుర్గారావు ,సాత్విక్ ,కందిమల్ల శ్రీనివాస్, సచిన్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# ఖేలో భారత్ ఉత్సవాలను ప్రారంభించిన ఎమ్మెల్యే ధన్పాల్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

స్వామి వివేకానంద, సుభాష్ చంద్రబోస్ మహనీయుల జయంతుల సందర్భంగా అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో జీజీ కళాశాల మైదానంలో నిర్వహించిన ఖేలో భారత్ ఉత్సవాలను నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతు విద్యార్థుల్లో దేశభక్తి శారీరక, మానసిక దృఢత్వం పెంపొందించే విదంగా మహనీయుల జయంతి సందర్బంగా ఖేలో భారత్ పేరుతో విద్యార్థి పరిషత్ క్రీడా ఉత్సవాలు నిర్వహించడం అభినదనీయం అన్నారు. విద్యార్థులు, యువతరం నేడు మారకద్రవ్యలకు అలవాటు పడి ఉజ్వలమైన భవిష్యత్ అంధకారంలోకి వెళుందని మారకద్రవ్యల మత్తు వదిలి మైదానంలోకి వచ్చి శారీరక, మానసిక దృఢత్వాన్ని పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. కేంద్రప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గత పదేళ్లగా క్రీడాకారులను ప్రోత్సాహిస్తుందని, ఖేలో ఇండియా పేరుతో ఎంతో మంది క్రీడాకారులను జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించేలా క్రీడాకారులకు మౌలిక సౌకర్యాలు కల్పించడం జరుగుతుందన్నారు. మహనీయులు కలలు కన్న భారతదేశ అభివృద్ధిలో నేటి యువతరం కీలక పాత్ర పోషించాలని దేశం మనకు ఏమి ఇచ్చింది అనకుండా దేశానికి మనము ఏమి ఇచ్చాము అనే విదంగా జాతీయ పునర్నిర్మానంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ ఇందూర్ ప్రముఖ్ రెంజర్ల నరేష్, విభాగ్ ఆర్గనైజషన్ సెక్రటరీ రాజ్ సాగర్, విభాగ్ కన్వినర్ శశి, సునీల్ తదితరులు పాల్గొన్నారు.



## స్వర్గీయ నందమూరి తారకరామారావు వర్ధంతి..

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



స్వర్గీయ నందమూరి తారకరామారావు వర్ధంతి సందర్భంగా కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు .. కెపిహెచ్ బి డివిజన్ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు వసంత్ నగర్ లోని ఎన్ టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యుగపురుషుడు నందమూరి తారక రామారావు ప్రపంచవ్యాప్తంగా తెలుగువారికి గుర్తింపు తెచ్చిన మహానుభావుడని తన నటన తోఎంతోమంది హృదయాల్లో నిలిచిపోవడమే కాకుండా ఆయన ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఎన్నో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిన మహానుభావుడని ఆయనతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు.. అనంతరం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ..కార్పొరేటర్ మందడి శ్రీనివాస రావు కెపిహెచ్ బి డివిజన్ లోని తొమ్మిదవ ఫెస్ లోని హౌసింగ్ బోర్డు వేలానికి పెట్టిన స్థలాన్ని పరిశీలించారు ..ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బాబురావు, ఎర్ర నాగేశ్వరరావు, శ్యామల రాజు, సాయి బాబా చౌదరి, నాయకులు, కార్యకర్తలు, కాలనీ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
ఆదివారం,
19-01-2025


## సింగపూర్ మీట్ అండ్ గ్రీట్‌లో పాల్గొన్న పోచారం



**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**

సింగపూర్ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అక్కడి తెలంగాణ కల్చరల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ముఖ్యమంత్రి వెంట మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి , ఎమ్మెల్యే కుందూరు జయవీర్ , హైదరాబాద్ కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ రోహిన్ రెడ్డి ఉన్నారు.సింగపూర్ గ్లోబల్ ఇండియన్ ఇంటర్నేషనల్ స్కూల్ ఆడిటోరియంలో జరిగిన ఈ కార్యక్రమంలో తెలంగాణ కల్చరల్ సొసైటీ(సింగపూర్) అధ్యక్షుడు గడప రమేశ్ బాబు , సొసైటీ కార్యవర్గంతో పాటు పెద్ద సంఖ్యలో తెలంగాణ ప్రవాసులు పాల్గొన్నారు.

## 21న ఉచిత కాలేయ స్క్రీనింగ్ టెస్ట్

### వివరాలు వెల్లడించిన యూనియన్ అధ్యక్షుడు రామ్మోహన్ రావు



**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**

తెలంగాణ ఆల్ పెన్షనర్స్, రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్, మల్లు స్వరాజ్యం మెమోరియల్ ట్రస్ట్ సంయుక్తంగా ఈ నెల 21న ఉదయం 10 గంటల నుంచి నిజామాబాద్ నగరంలోని నామ్‌దేవ్వాడలోని మల్లు స్వరాజ్యం ట్రస్ట్ భవన్ లో ఉచిత కాలేయ స్క్రీనింగ్ టెస్ట్, హెల్త్ క్యాంప్ నిర్వహిస్తున్నామని యూనియన్ అధ్యక్షుడు కే. రామ్మోహన్ రావు తెలిపారు. అత్యాధునిక ఫైబ్రో స్కాన్ ద్వారా లివర్ కు సంబంధించిన ఆరోగ్యాన్ని కచ్చితంగా అంచనా వేయడానికి ఈ పరీక్ష ఉపయోగపడుతుందన్నారు. దాదాపుగా రూ.6వేల ఖర్చుతో కూడుకున్న ఈ టెస్టును రిటైర్డ్ ఉద్యోగులు, పెన్షనర్లు, వారి కుటుంబ సభ్యులకు కోసం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని, టెస్టు అయిన తర్వాత దానికి సంబంధించిన డాక్టర్లు రిపోర్టుల ఆధారంగా మందులు రాయటం, సూచనలు, సలహాలు ఇవ్వటం జరుగుతుందన్నారు. ఈ మెడికల్ క్యాంపులో డాక్టర్ జయని నెహ్రూ, డాక్టర్ రవీంద్రనాథ్ సూరి, గ్యాస్ట్రో ఎంటరాలజిస్టులు డాక్టర్ రాహుల్ సామల, డాక్టర్ కౌశిక్ పొద్దుటూరి తదితరులు క్యాంపులో పాల్గొంటారనీ ఆయన తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి ఎస్. మదన్మోహన్, జిల్లా నాయకులు ఈవీఎల్ నారాయణ, ప్రసాద్ రావు, నరేందర్, చంద్రశేఖర్, రాధా కిషన్, పూర్ణచంద్ర రావు, సిర్ప లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## మానవసేవయే మాధవసేవ

### నిజామాబాద్ ఆర్డీవో రాజేంద్రకుమార్

### రోటరీ క్లబ్ ఆఫ్ జెమ్స్ ఆధ్వర్యంలో ఉచిత కుట్టుమిషన్లు పంపిణీ

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**



మానవసేవే మాధవసేవ అని నిజామాబాదు ఆర్డీఓ కె. రాజేంద్రకుమార్ అన్నారు. నిజామాబాదు నగరంలోని వాగ్దేవీ డిగ్రీ కళాశాలలో రోటరీ క్లబ్ ఆఫ్ జెమ్స్ ఆధ్వర్యంలో 10 మంది మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన ఆర్డీఓ రాజేంద్రకుమార్ మాట్లాడుతూ ప్రతి మనిషిలో దాతృత్వ గుణం ఉండాలని అన్నారు. సమాజం మనకేం ఇస్తుందో అని కాకుండా సమాజానికి మనమేమిస్తున్నామనే ఆలోచన ప్రతి ఒక్కరిలో రావాలన్నారు. మహిళలకు కుట్టుమిషన్లు అందజేసిన రోటరీ క్లబ్ ఆఫ్ జెమ్స్ సభ్యులను ఆర్డీఓ అభినందించారు. మహిళలు మిషన్లను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అద్యక్ష కార్యదర్శులు పద్మ శ్రీనివాస్, గౌరీ శంకర్, పూర్వాద్యక్షుడు సూర్యప్రకాష్, ప్రోగ్రామ్ చైర్మెన్ రాంప్రసాద్, సభ్యులు చంద్రశేఖర్, రంజిత్ సింగ్ ఠాకూర్, శంకర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## సర్వర్‌లో సమస్య.. నిలిచిన భూ రిజిస్ట్రేషన్లు

- గత మూడు రోజులుగా ఇదే తీరు...
- ఇబ్బందుల్లో క్రయవిక్రయదారులు...

**టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి**




వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్ల కోసం ఎడపల్లి తహసీల్దార్ కార్యాలయానికి వచ్చిన క్రయవిక్రయ దారులు సర్వర్ సమస్యతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.ధరణి పోర్టల్‌లో స్లాట్ బుక్ చేసుకుని ప్రభుత్వానికి చలాన్ల రూపంలో లక్షలాది రూపాయలు చెల్లించి..రిజిస్ట్రేషన్ల కోసం వస్తే సర్వర్ సమస్య ఉన్నదని సిబ్బంది చెప్పడంతో క్రయవిక్రయదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.గత మూడు రోజులుగా ఇదే తంతు జరుగుతుండడంతో తహసీల్దార్ కార్యాలయానికి వచ్చి సాయంత్రం వరకు వేచి చూచి రిజిస్ట్రేషన్లు జరుగకపోవడంతో ఇంటి బాట పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గత మూడు రోజులుగా దాదాపు 18రిజిస్ట్రేషన్లు నిలిచిపోయినట్లు సమాచారం.

# ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తున్నాం

### బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి..

**టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి**



ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ప్రభుత్వం ఆరు గ్యారెంటీ పథకాలతో ప్రజలకు అమలు చేస్తున్నామని, ఇచ్చిన మాటకు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కట్టుబడి ఉన్నారని,మాజీ మంత్రి బోధన్ ఎమ్మెల్యే పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు.ఎడపల్లి మండల కేంద్రంలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్లో శనివారం బూత్ కమిటీ,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ...గత ప్రభుత్వంలో ముఖ్యమంత్రిగా పనిచేసిన కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని అప్పులపాలు చేసి భష్టు పట్టించాడని,కెసిఆర్ ప్రభుత్వం చేసిన అప్పులకు కోట్ల రూపాయలు వడ్డీ చెల్లించాల్సి వస్తుందని అన్నారు. దీంతో రాష్ట్రం అప్పుల పాలైందని ఆరోపించారు. పనులు చేస్తే కలకాలం గుర్తుండాలి అని అన్నారు.తాను మంత్రిగా పనిచేసినప్పుడు ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్ రెడ్డి ఎడపల్లి మండలంలో రైతుల పంటలు కాపాడడానికి సాగు నీరు,తాగునీటి అవసరాలకు కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి అలీసాగర్ లిఫ్ట్ ప్రాజెక్ట్ నిర్మాణం చేపట్టి నేడు నీళ్లు ఇస్తున్నామని అన్నారు.కాలువలు సైతం బాగు చేసుకున్నామన్నారు.అలీసాగర్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ నిర్మాణం చేపట్టి నేడు వేలాది ఎకరాలకు నీరు అందిస్తున్నామని ఆయన తెలిపారు.ఎడపల్లి, రెంజల్,బోధన్,నిజామాబాద్ కు లిఫ్ట్ ద్వారా సాగు,తాగు నీరు అందిస్తున్నామని ఆయన పేర్కొన్నారు .కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి కేసీఆర్ కు కనిపించలేదా అని ప్రశ్నించారు.రోడ్లు, వేస్తున్నామని పాఠశాలల్లో బాత్రూంలు కట్టిస్తున్నామని రైతుల ఋణమాఫీ చేస్తూ 21వేల కోట్లు ఇచ్చామని ఆయన పేర్కొన్నారు. రైతుల పట్ల గత ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యం చేశారని తెల్లరేషన్ కార్డులు,పేదలకు డబుల్ బెడ్ రూంఇండ్లు ఇవ్వలేదని, నాసిరకంగా కట్టిన డబుల్ బెడ్ రూంఇండ్లు ఊరుస్తున్నాయని ఆరోపించారు.బోధన్ నియోజక వర్గంకు ప్రభుత్వం 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసిందని,ఇందుకు సుమారు 150కోట్లు వెచ్చిస్తున్నట్లు ఆయన చెప్పారు.అర్హులైన పేదలను,అద్దె ఇంట్లో ఉంటున్నవారికి ఇందిరమ్మ ఇండ్లు మంజురు చేస్తామని,పేదలను గుర్తించి అధికారులు నివేదిక రూపొందించాలని ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి తెలిపారు.గతంలో బిఆర్ఎస్ వాళ్లకు లబ్ధిచేకూర్చిన విధంగా కాకుండా అర్హులైన పేదలను గుర్తించి వారికే ఇండ్లు నిర్మించి ఇస్తామని ఎమ్మెల్యే అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో అన్ని రకాల వసతులు కల్పిస్తున్నామని, తల్లిదండ్రులు తమ పిల్లలను పాఠశాలలో చేర్పించాలని సూచించారు.నాణ్య మైన విద్యను అందిస్తూ వారికి ఉచితంగా పాఠ్యపుస్తకాలు, మధ్యాహ్నం భోజనం అందిస్తు న్నామని అన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి 75శాతం మార్కులు తగ్గకుండా ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయుల విద్య బోధన ఉండాలని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని చూసి రానున్న సర్పంచ్,ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని గ్రామాలు అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి కోరారు. అనంతరం ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి లబ్దిదారులకు కల్యాణ లక్ష్మి,షాదిముబారక్ చెక్కులను పంపిణి చేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి మాట్లాడుతూ... తమ ప్రభుత్వం రైతుల సంక్షేమం, పేదలకు ఇందిరమ్మ ఇండ్లపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు ఆయన చెప్పారు. చెరువులు అభివృద్ధి చేసి నీటి నిల్వ స్థాయిని పెంచడం వల్ల తాగు,సాగునీటికి ఎంతగానో ఉపయోగ పడుతాయని ఆయన చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా సంక్షేమానికి పెద్ద పీఠ వేస్తున్నారని చెప్పారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలను ఇప్పటికే దాదాపు అమలు చేశామని ఆయన తెలిపారు.వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అత్యధిక స్థానాలు కైవసకం చేసు కుందామని అన్నారు.విబేదాలు పక్కన పెట్టి గ్రామాలు అభివృద్ధి చేసుకునే లక్ష్యంగా కాంగ్రెస్ అభ్యర్థులనే గెలిపించుకునే బాధ్యత అందరిపై ఉందని స్పష్టం చేశారు.రాబోయే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ముందుకు వెల్దామని ఆయన పిలుపునిచ్చారు. ఎన్నికల్లో నిక్కచ్చితంగా కాంగ్రెస్ అభ్యర్థులతే సర్పంచ్ లు,ఎంపిటిసి,జడ్పిటిసిలు ఉండాలన్నారు. కార్యకర్తలు ప్రజల వద్దకు వెళ్ళలని వారి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేయాలని,సమస్య పరిష్కరించినప్పుడే ప్రజలను ఓటు అడిగేందుకు ఆస్కారం ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి,రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బీన్ హందాన్, ఎడపల్లి మండల అధ్యక్షుడు పులి శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బిల్లా రామ్మోహన్, సొసైటీ చైర్మెన్లు సత్యనారాయణ, పోల మల్కారెడ్డి, మాజీ జెడ్పి వైస్ చైర్మెన్ రజితయాదవ్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు లింగం, ఎడపల్లి గ్రామ పార్టీ అధ్యక్షుడు బంజా కామప్ప,తహసీల్దార్ ధన్వాల్, ఎంపిడిఓ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు బొబ్బిలి శ్రీనివాస్,కిషోర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎల్లయ్య యాదవ్, శంకర్ నాయుడు,రాధాకిషన్ గౌడ్, విజయ్ గౌడ్,భాస్కర్ రెడ్డి, విజయ్ కుమార్, అమనుల్లా, నీరడి రవికుమార్,బుడ్డ పోశెట్టి, సంజయ్,ఎజాజ్, కృష్ణ,వివిధశాఖల అధికారులు,నాయకులు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం వ్యవస్థాపకులు ఎన్టీఆర్ 29వ వర్ధంతి వేడుకలు...

### నివాళులు అర్పించిన ఇంచార్జి బండి రమేష్

**టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి**



తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి విశ్వవిఖ్యాత నటసార్వభౌమ డాక్టర్ నందమూరి తారక రామారావు పేరు ఆచంద్రతారార్కం తెలుగు నేలపై నిలిచే ఉంటుందని కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. ఎన్టీఆర్ 29వ వర్ధంతి కార్యక్రమాలు శనివారం కూకట్పల్లి నియోజకవర్గంలో పార్టీ కార్యకర్తలు ఆయన అభిమానులు వాడ వాడల ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గ పరిధి వసంత నగర్ లోని ఎన్టీఆర్ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ స్థానిక నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ తెలుగుజాతి కీర్తి పతాక తెలుగుజాతి వెలుగు రేఖ నందమూరి తారక రామారావు అని దేశ దేశాలలో ఆయన తెలుగువారికి ఒంటి చేత్తో ఘన కీర్తిని సాధించి పెట్టారని కొనియాడారు. రాజకీయాలకె రాజకీయాలు నేర్పారని రాజకీయాలను పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి సంక్షేమానికి వినియోగించిన మహాను భావుడన్నారు. అటు నటనలోనూ ఇటు రాజకీయ ములను రారాజుగా వెలుగొందిన నందమూరి రామారావు జీవితం నేటి యువతకు ఆదర్శప్రాయం అన్నారు. అనంతరం నిజాంపేట్ రోడ్ త్రివేణి నగర్ చౌరస్తాలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు టిడిపి జనార్ధన్,శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జగదీశ్వర్ గౌడ్ తో కలిసి బండి రమేష్ నివాళులర్పించారు అక్కడ అభిమానులు రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. రక్తదానం చేసిన వారికి ఎన్టీఆర్ ట్రస్ట్ తరఫున సర్టిఫికెట్స్ ప్రధానం చేశారు. అన్న సంతర్పణ చేశారు.

## ఇందూరు వినియోగదారుల సమితి ఆధ్వర్యంలో పౌరసరఫరాల అధికారికి ఫిర్యాదు



**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**

నిజామాబాద్ జిల్లాలోని 41 రైస్ మిల్లర్లు ప్రభుత్వానికి ఇవ్వాల్సిన 417 కొట్లు విలువ కలిగిన బియ్యం తమ స్వంతానికి అమ్ముకున్న క్రమంలో వినియోగదారుల మండలి జాతీయ ప్రధాన కార్యదర్శి సాంబరాజు చక్రపాణి, సి.సి.ఐ రాష్ట్ర అధ్యక్షుడు మొగిలిచర్ల సుదర్శన్, ఇందూర్ వినియోగదారుల సంక్షేమ సమితి పెందోట అనిల్ కుమార్, ప్రధాన కార్యదర్శి సందు ప్రవీణ్, ఉపాధ్యక్షుడు వి.యన్.వర్మ, సంయుక్త కార్యదర్శి మహాదేవుని శ్రీనివాస్ లు నిజామాబాద్ జిల్లా పౌరసరఫరాల అధికారి టి. అరవింద్ రెడ్డికి ఫిర్యాదు చేశారు. కస్టమ్ మిల్లింగ్ రైస్ ను మిల్లర్లు సకాలంలో ప్రభుత్వానికి ఇవ్వకుండా మోసం చేసినందులకు పౌరసరఫరాల అధికారులు రెవెన్యూ రికవరీ యాక్ట్ తో పాటు, ఆయా ప్రాంతాల్లోని పోలీస్ స్టేషన్లలో నమోదు చేసిన కేసుల్లో సెక్షన్ 403, 406, 409 లు తప్పనిసరిగా నమోదు చేయాలని డిమాండ్ చేశారు. మిల్లర్లు కోర్టు ద్వారా తెచ్చుకున్న స్టే ను వెకేట్ చేయించడంలో అధికారులు నిర్లక్ష్యం చేయరాదని వినియోగదారుల మండలి జాతీయ ప్రధాన కార్యదర్శి సాంబరాజు చక్రపాణి అధికారులకు విన్నవించారు. నిజామాబాద్ లోని అక్రమ మిల్లర్లపై ఇప్పటికే సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ లో ఫిర్యాదు చేసామని ఆయన అన్నారు. కస్టమ్ మిల్లింగ్ రైస్ రికవరిలో అధికారులు నిర్లక్ష్యం చేయడం వల్ల కొందరు బడా మిల్లర్లు రాష్ట్రం, దేశం విడిచి పోతున్న క్రమంలో ప్రభుత్వ ధనం రికవరీలో సంభందిత అధికారులే బాధ్యులవుతారని సాంబరాజు చక్రపాణి పౌరసరఫరాల అధికారులకు వివరించారు. ప్రజాపంపిణీ వ్యవస్థలో కస్టమ్ మిల్లింగ్ రైస్ అతి ముఖ్యమైన భాగమైనందున అధికారులు వినియోగదారుల సంక్షేమం దృష్ట్యా సత్వర చర్యలు అవసరమని వినియోగదారుల ప్రతినిధులు విన్నవించారు.

## రైతు భరోసా ఇందిరమ్మ ఇళ్ల వెరిఫికేషన్ ప్రతిష్టాత్మకంగా చేపట్టండి

### యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు పిలుపు



**టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల జారీకి అర్హులైన లబ్ధిదారులకు ఎంపిక ప్రక్రియ పారదర్శకంగా చేపట్టాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు జిల్లాలోని అధికారులకు ఆదేశించారు. యాదాద్రి భువనగిరి జిల్లాలోని తహసిల్దార్లతోపాటు అధికారులందరు ప్రభుత్వ ఆదేశాలను తూచా తప్పకుండా అత్యంత ప్రాధాన్యత క్రమంలో పరిచేయాలని కోరారు. ఇందులో భాంఘంగా శనివారం వివిధ మండలాల్లో తన కీలు నిర్వహిస్తూ ఇందులో భాగంగా శనివారం బీబీనగర్ మండలం లోని రాఘవపురం గ్రామం లో రైతు భరోసా, రేషన్ కార్డు ల జారీ కి అర్హులైన వారికి లబ్ధి చేకూర్చేందుకు వీలుగా నిర్వహిస్తున్న ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రక్రియ ను జిల్లా కలెక్టర్ పర్యవేక్షించి పలు సూచనలు చేశారు. త్వరితగతిన ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తి చేయాలనీ, తప్పిదాలకు తావు లేకుండా పూర్తి పారదర్శకంగా లబ్ధిదారుల జాబితా రూపొందించాలన్నారు. పూర్తి శిఖంలో నే ఉన్న వ్యవసాయ యోగ్యము కాని భూముల గురించి అధికారులు కలెక్టర్ కు వివరించారు. వ్యవసాయ యోగ్యమైన భూమి కి మాత్రమే రైతు భరోసా వర్తిస్తుందని తెలిపారు. అర్హుల ఎంపిక ఎంత ముఖ్యమో అనర్హుల ఏరి వేత కూడా అంతే ముఖ్యం అన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాలకూ అనుగుణంగా రైతు భరోసా పథకానికి సంబంధించిన వ్యవసాయ యోగ్యమైన భూములకు మాత్రమే రైతు భరోసా వర్తిస్తుందని కలెక్టర్ తెలిపారు. భూభారతి (ధరణి ) పోర్టల్ లో నమోదైన వ్యవసాయ భూములకే రైతు భరోసా వర్తించడం జరుగుతుందన్నారు. రేషన్ కార్డు ల కోసం దరఖాస్తు చేసుకున్న వారి రికార్డులను పరిశీలించారు.ఫీల్డ్ వెరిఫికేషన్‌లో తప్పిదాలకు తావు లేకుండా పూర్తి పారదర్శకంగా లబ్ధిదారుల జాబితాను రూపొందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. దారిద్ర రేఖకు దిగువన ఉన్న వారికీ ఈ పథకం వర్తిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో తహసీల్దార్ శ్రీధర్, సంబంధించిన అధికారులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (19-01-2025)MADK_times of varha main (13-2).qxd 1/19/2025 5:31 AM Page 6



# రాజకీయ రంగంలో నూతన ఒరవడిని సృష్టించిన మహానేత ఎన్టీఆర్

### కేంద్ర ప్రభుత్వం ఎన్టీఆర్ కు భారత రత్న ఇవ్వాలి

### అఖిల భారత ఎన్టీఆర్ అభిమాన సంఘం గౌరవ అధ్యక్షులు ఈగ మల్లేశం




**వర్దన్నపేట,18జనవరి,టైమ్స్ ఆఫ్ వార్త:**
రాజకీయ రంగంలో నూతన ఒరవడిని సృష్టించిన మహానేత ఎన్టీఆర్ అని అఖిల భారత ఎన్టీఆర్ అభిమాన సంఘం గౌరవ అధ్యక్షులు ఈగ మల్లేశం అన్నారు. శనివారం నందమూరి తారాక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా హన్మకొండ బాలసముద్రంలోని ఎన్టీఆర్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వర్ధంతి కార్యక్రమంలో అఖిల భారత ఎన్టీఆర్ అభిమాన సంఘం గౌరవ అధ్యక్షులు ఈగ మల్లేశం ముఖ్య అతిధిగా పాల్గొని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఈగ మల్లేశం మాట్లాడుతూ ఎన్.టి. రామారావు నిరంతరం పేద ప్రజల కొరకు, అట్టడుగునున్న ప్రజానీకం కొరకు, తాడిత పీడిత బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కొరకు పాటుపడిన మహా వ్యక్తి అని కొనియాడారు. సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లు మీ మనుగడ తోటి ప్రజాస్వామ్యబద్ధంగా, రాజ్యాంగ బద్ధంగా మీకు రావాలసిన వాటా, ఉద్యోగాలు గానీ, ఆర్థిక వనరులు గానీ, చేతి వృత్తులు గానీ, వైద్య, విద్య రంగాలలో గానీ, రైతు సంక్షేమం గానీ మీరు అన్ని రంగాలలో ఎదిగినప్పుడు నిజమైన స్వాతంత్ర్యం వచ్చినట్లు అని చాలా సందర్భాలలో ఎన్.టి. రామారావు మాట్లాడిన తీరు ఇప్పటికీ మరిచిపోలేనిదన్నారు. ప్రభుత్వాలు ఎన్నికైన ఎమ్మెల్యేలు, మంత్రులు పేదోడికి పట్టెడన్నం, కూడు, గుడ్డ, నీడ అందించినప్పుడు నిజమైన ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టుకోగలరని సూచించారు. ఎన్.టి. రామారావు ఏదైన పేదవాడిని దృష్టిలో పెట్టుకొని, తెలుగువాడికి ప్రత్యేక స్థానం కల్పించాలని తెలుగుదేశం పార్టీ స్థాపించి 9 నెలలలోనే అధికారంలోకి వచ్చిన ఘనతను ప్రస్తుత పాలకులు గుర్తుపెట్టుకోవాలని అన్నారు. నాడు ప్రవేశ పెట్టిన అనేకమైన సంక్షేమ కార్యక్రమాలు ఎన్.టి.ఆర్. ని స్ఫూర్తిగా తీసుకొని నేటి పాలకులు అవలంభిస్తే పేదోడికి పూర్తి స్థాయిలో న్యాయం జరుగుతుందని తెలిపారు. ఎన్ని సంవత్సరాలు అయినా తెలుగు వాడి గుండెలో ఉండె మహోన్నత వ్యక్తి ఎన్.టి. రామారావు అని కొనియాడారు. అనేక సంక్షేమ రంగాల సృష్టికర్త, రాజకీయ రంగంలో కొత్త ఒరవడి సృష్టించిన డాక్టర్ నందమూరి తారక రామారావుకి ఇప్పటికైన కేంద్ర ప్రభుత్వం స్పందించి భారతరత్న ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటి మేయర్ కక్కె సారయ్య, మాజీ కార్పొరేటర్ కుసుమ లక్ష్మీ నారాయణ, పుల్లూరు అశోక్ కుమార్, పులి రజినీకాంత్, కరిమిల్ల సంపత్ రావు, టింగిల్ కార్ హుస్సేన్ జీ, భూషబోయిన సంపత్ యాదవ్, అన్నమనేని దేవేందర్ రావు, రఘు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రులను గౌరవిస్తేనే సమాజంలో తగిన గుర్తింపు

### సోల్తి ఉప్పలయ్య విగ్రహావిష్కరణలో పీఏసీఎస్ చైర్మన్ కొడగాని రాజేష్ ఖన్నా





**వర్దన్నపేట,18జనవరి,టైమ్స్ ఆఫ్ వార్త:**
తల్లిదండ్రులను గౌరవిస్తేనే సమాజంలో తగిన గుర్తింపు ఉంటుందని పీఏసీఎస్ చైర్మన్ కొడగాని రాజేష్ ఖన్నా అన్నారు. శనివారం మండలంలోని కొత్తపల్లి గ్రామంలో సోల్తి ఉప్పలయ్య ప్రథమ మాషికం వార్షికోత్సవం సందర్భంగా వ్యవసాయ క్షేత్రంలో ఏర్పాటు చేసిన సోల్తి ఉప్పలయ్య విగ్రహాన్ని పీఏసీఎస్ చైర్మన్ కొడగాని రాజేష్ ఖన్నా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజబాబు, రాంబాబు వారి తండ్రి చిన్నతనం నుంచి ఎంతో కష్టపడి కూలి స్థాయి నుండి ఎన్నో మెట్లు ఎక్కి తన పిల్లలకు కావాల్సిన పదిహేను ఎకరాలు సంపాదించి నిరంతరం వ్యవసాయంలో నిమగ్నం అయి ఆదర్శ రైతుగా కొనసాగాడని తెలిపారు. ఈ విధంగా రైతుగా కొనసాగుతుండగా ఆకస్మత్తుగ గత జనవరిలో ఒక యాక్సిడెంట్ తో అకాల మరణం పొందాడని తన తండ్రికి వ్యవసాయం పై ఉన్న మక్కువ వల్ల వ్యవసాయ క్షేత్రంతో ఉన్న అనుబంధాన్ని ఎల్లవేళలా నిలపాలనే ఉద్దేశ్యంతో ఆయన కుమారులు వ్యవసాయ క్షేత్రంలో విగ్రహాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. ప్రథమ వార్షిక మాశకం సందర్భంగా గ్రామ ప్రజలు, బంధువులు ఉప్పలయ్య విగ్రహానికి నివాళులర్పించారు.

## కేటిఆర్ అబద్ధపు మాటలకి లై డిటెక్టర్లు పేలిపోయేలా ఉన్నాయి

### టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం

**టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి**




ముఖ్యమంత్రి ని లై డిటెక్టర్ పరీక్షకి సిద్ధమా అని సవాల్ విసరడం ఏమిటి కెటిఆర్ ? ఆ అర్హత కెటిఆర్ కు ఉందా అనే దానిపై గాంధీ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పాల్గొన్న టీపీసీసీ అధికార ప్రతినిధులు డా. సత్యం శ్రీరంగం, సంధ్యా రెడ్డి, శ్రీకాంత్ యాదవ్. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ కేటిఆర్ ఈడీ ఆఫీస్ నుండి బయటకు వచ్చి మీసాలు తిప్పుతున్నాడు, ముఖ్యమంత్రి ని లైవ్ డిటెక్టర్ టెస్ట్ చేయాలి అంటుండు, కేటీర్ వ్యాఖ్యలు చూస్తుంటే కామెడీ సీన్స్ గుర్తుకొస్తున్నాయి అన్నారు, సుప్రీం కోర్టుకు వెళ్ళాడు.. పిటిషన్ విత్ డ్రా చేసుకున్నాడు. నిబంధనలకు విరుద్ధంగా కోట్ల రూపాయలు.. విదేశాలకు పంపిస్తే తప్పు కదా ? రేవంత్ రెడ్డి ని లై డిటెక్టర్ కు రమ్మనే అర్హత కేటిఆర్ కు లేదని, నువ్వు లోపల ఎంత భయపడ్డావో అందరికి అర్థం అవుతుందని, అవినీతే లేదంటాడు.. లొట్టపీసు కేసు అంటాడు. లొట్టపీసు కేసు అయితే నీకు ఎందుకు అంత భయమని అన్నారు. రేవంత్ రెడ్డి పై 80 కేసులు ఉన్నాయి , నీలాగా లొట్టపీసు కేసులు కాదు ఏ రోజు భయపడలేదు దైర్యంగా ఎదుర్కున్నాడు, నువ్వు 55 కోట్లు దోచుకున్న దొంగవు నీకు విచారణ, జైలు కూడు తప్పదు అని అన్నారు. కేటిఆర్ మున్సిపల్ మంత్రి గా దోచుకున్నవి అన్ని కక్కిస్తాం, నువ్వు 6 నెలలు చంచల్ గూడ జైల్ లో ఉండటం ఖాయమని నీకు ఏ దారి లేదు జైలుకు పోవడమే తప్పు. తప్పుచేస్తే చట్టం ఎవ్వరిని వదిలిపెట్టదని, ఎవరికైనా శిక్ష తప్పదని అన్నారు. మీరు ముక్కు నేలకు రాసి బట్టలు లేకుండా తిరిగినా ప్రజలు మిమ్ముల్ని నమ్మరు కేటిఆర్, అన్ని కేసులు విచారిస్తే కెటిఆర్ 60 సంవత్సరాలు బయటకు రాడు, అవినీతి పునాదుల మీద బీఆర్ఎస్ పార్టీ ఆఫీస్ కట్టారు. అతి చిన్న బీఆర్ఎస్ పార్టీకి అన్నికోట్ల పార్టీ ఫండ్ ఎక్కడిది కేటీర్ అని ప్రశ్నించారు.

## పటేల్ పట్వారీ వ్యవస్థను రూపుమాపిన గొప్ప నాయకుడు ఎన్టీఆర్

### టీడీపీ వర్దన్నపేట నియోజకవర్గ ఇంచార్జ్ చాడ మరియ(సురేఖ)

**వర్దన్నపేట,18జనవరి,టైమ్స్ ఆఫ్ వార్త:**



నాటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పటేల్ పట్వారీ వ్యవస్థను రూపుమాపిన గొప్ప నాయకుడు ఎన్టీఆర్ అని టీడీపీ వర్దన్నపేట నియోజకవర్గ ఇంచార్జ్ చాడ మరియ(సురేఖ) అన్నారు. వర్దన్నపేట మండలంలోని ఇల్లంద గ్రామంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి దివంగత నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా వర్దన్నపేట నియోజకవర్గ తెలుగుదేశం ఇంచార్జ్ చాడ మరియ (సురేఖ) ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నందమూరి తారక రామారావు నట సార్వభౌముడు తెలుగుదేశం పార్టీ స్థాపించి, 8 నెలలకే అధికారంలో తీసుకువచ్చిన ఘనత ఆయనదేనని అన్నారు. తను ముఖ్యమంత్రిగా రెండు రూపాయలకు కిలో బియ్యం, పేదవాడికి ఇండ్లు, వృద్దులకు పెన్షన్, పటేల్ పట్వారి వ్యవస్థపై ఉక్కు పాదం మోపిన నాయకుడని కొనియాడారు. రైతులకు భూమి శిస్తు నుండి విముక్తి కలిగించిన ఏకైక ముఖ్యమంత్రి ఎన్టీఆర్ అని గుర్తు చేశారు. మహిళలకు సమాన హక్కులు కలిగి ఉండేలా జీవో తీసుకొచ్చిన మహానీయుడని, మహిళా సంఘాలకు రుణాలతో పాటు సంక్షేమ పథకాలు, చట్టసభల్లో అధికారాలు తీసుకువచ్చిన నాయకుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వర్దన్నపేట మండల అడహక్ కమిటీ మెంబర్ మునుకుంట్ల దేవేందర్, చెంగల రాజు, కామిండ్ల సమ్మయ్య, పల్లె కృష్ణారెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలపై మండల వ్యాప్తంగా అధికారులు ముమ్మరంగా సర్వే



**టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 26వ తేదీ నుంచి అమలు చేయనున్న నాలుగు పథకాలపై అధికారులు ముమ్మరంగా మండలంలో సర్వే నిర్వహిస్తున్నారు. ఈ సర్వేలో భాగంగా బోనకల్, గ్రామంలో జరుగుతున్నటువంటి సర్వేను శనివారం, మండల తాసిల్దార్ అనిశెట్టి పున్నం చందర్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ గుగులోతు లక్ష్మణ్, పరిశీలించారు, ఈనెల 19వ తేదీతో సర్వే పూర్తి చేయాలని ప్రభుత్వం ఆదేశించడంతో అధికారులు సర్వే ను వేగవంతం చేశారు. రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల గుర్తింపు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు ఈ కార్యక్రమంలో, గ్రామ పంచాయతీ కార్యదర్శి కోలా రాజేశ్వరి, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు

## అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు

### ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ధ్యేయం

### మార్కెట్ కమిటీ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం వరంగల్ జిల్లా అధ్యక్షుడు నరుకుడు వెంకటయ్య



**వర్దన్నపేట,18జనవరి,టైమ్స్ ఆఫ్ వార్త:**

ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి నిరుపేద కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని వర్దన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్,కాంగ్రెస్ ఎస్సీ విభాగం జిల్లా అధ్యక్షులు నరుకుడు వెంకటయ్య తెలిపారు. శనివారం వర్దన్నపేట మండలంలోని కట్ర్యాల గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాలుగు సంక్షేమ పథకాల సర్వేలో గ్రామ ప్రత్యేక అధికారి, తహసీల్దార్ విజయ్ సాగర్, మండల ప్రత్యేక అధికారి వెంకటేశ్వర్లు తో కలిసి వర్దన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం వరంగల్ జిల్లా అధ్యక్షుడు నరుకుడు వెంకటయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెంకటయ్య మాట్లాడుతూ ప్రజల సంక్షేమం కోసమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు మంజూరు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. ఈ నెల 26 నుండి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నాలుగు సంక్షేమ పథకాలు అమలు చేయబోతుందని, అర్హులైన పేదలందరికీ ప్రభుత్వ పథకాలు అందుతాయని, ప్రజలందరు అధికారులకు సహకరించాలని కోరారు.

## తెలుగోడి సత్తా ప్రపంచానికి చాటిన మహానుభావుడు ఎన్టిఆర్

### ఘనంగా తారక రామారావు విగ్రహానికి టీడీపీ శ్రేణులు ఘన నివాళి..

**టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి:**



స్వర్గీయ నందమూరి తారకరామారావు 29వ వర్ధంతి సందర్భంగా జేఎన్టీయూ సర్కిల్ వద్ద గల నందమూరి తారక రామారావు విగ్రహానికి టీడీపీ శ్రేణులు నివాళులర్పించడం జరిగింది. అనంతరం కెపిహెచ్ బి కాలనీ రమ్య గ్రౌండ్ లో గల తెలుగుదేశం పార్టీ జెండా దిమ్మె దగ్గర ఎన్టీఆర్ విగ్రహానికి పూలదండ వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సత్తార్ మాట్లాడుతూ తెలుగు ప్రజల కొరకు ఎన్టీఆర్ ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారు. అయన చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో షేక్ సత్తార్, అట్లూరి దీపక్, శివ సత్యనారాయణ, లక్ష్మీనారాయణ, కట్టా నరసింహారావు ,రమాదేవి, కొల్లూరి శ్రీనివాస్, కాకర్ల గోపికృష్ణ, మదన్ మోహన్, జీవన్, దొరబాబు, అభిమాన నాయకులు నారాయణ, కచ్చిన్, బచ్చు మిల్లి తదితరులు పాల్గొన్నారు.

## యుగ పురుషుడు ఎన్టీఆర్ ..

### ఘనంగా నివాళులు అర్పించిన నేతలు..అభిమానులు

**టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి**



తెలుగుజాతి ఇలవేలుపు, మరణం లేని జననం విశ్వవిఖ్యాత, నటసార్వభౌమ, నటరత్న, పద్మ శ్రీ, మాజీ ముఖ్యమంత్రి వర్యులు స్వర్గీయ డా. నందమూరి తారక రామారావు 29 వ వర్ధంతి సందర్భంగా నిజాంపేట విలేజ్ లో గుంటుపల్లి వంశీకృష్ణ, నేలపాటి కరుణాకర్,చుండి అనంతయ్య , కోటపాటి రమేష,తొ కలిసి ఆ మహానుబావుడి విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించిన డాక్టర్ లీడర్ నరసింహారెడ్డి. ఈ సందర్భంగా లీడర్ నరసింహారెడ్డి మాట్లాడుతూ తెలుగువారి గుండెల్లో చెరగని ముద్ర చిరస్థాయిగా వేసుకున్న నాయకుడు, విశ్వవిఖ్యాత, నటసార్వభౌమ, నటరత్న, పద్మ శ్రీ, మాజీ ముఖ్యమంత్రి వర్యులు స్వర్గీయ డా. నందమూరి తారక రామారావు అని తెలియజేసారు.అన్న అనే పదానికి మారుపేరు, సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు అని భావించి ప్రజా సంక్షేమానికి సరికొత్త అర్థం చెప్పిన మహానుభావుడు నందమూరి తారకరామారావు 29వ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుడికి ఘన నివాళులు అర్పిస్తున్నాను అని డాక్టర్ లీడర్ నరసింహారెడ్డి తెలియచేసారు. అదేవిదంగా ఎంతో మందికి ఆయన స్ఫూర్తి ప్రదాత అని సీనియర్ తెలుగుదేశం నాయకుడు నేలపాటి కరుణాకర్ కొనియాడారు .రాజకీయాలకు నూతన నిర్వచనం ఇచ్చి కోట్లాది జీవితాలలో వెలుగు నింపిన మహనీయుడు ఎన్టీఆర్ అనిమరణం లేని జననం. తెలుగువాడి కీర్తిని నలుది శలా ప్రపంచ వ్యాప్తంగా చాటిచెప్పిన యుగపురుషుడు ఎన్టీఆర్ అని సీనియర్ తెలుగుదేశం నాయకుడు నేలపాటి కరుణాకర్ కొనియాడారు. యుగ పురుషుడు ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా త్రివేణి సంగం ఓనర్స్ అసోసియేషన్ , మయూరి నగర్ వారి ఆధ్వర్యంలో మహా రక్త దానం శిబిరం నిర్వహించడం చాలా సంతోషకరమైన విషయం అని, ఇది శుభపరిణామం అని, తెలియజేశారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొని రక్తదానం చేసిన వారికి ప్రత్యేక అభినందనలు తెలియజేసారు. స్వచ్ఛంధంగా ముందుకు వచ్చి రక్తదానం చేయడం చాలా సంతోషకరమైన విషయం అని, మంచి స్పందన వచ్చినది అని ,అన్ని దానంల కన్నా రక్తదానం గొప్పది అని, ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యత గా తప్పనిసరిగా రక్తదానం చేయాలని, నిండు ప్రాణాలను కాపాడినవారు అవుతారు అని సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకుడు నేలపాటి కరుణాకర్ తెలియచేసారు. రక్తదానం చేసి ఆపదలో ఉన్న వారి ఇతర ప్రాణాలు కాపాడిన దైవ సమానులు అవుతారు అని కావున ప్రతి ఒక్కరు స్వచ్ఛంద గా ముందుకు వచ్చి రక్తదానం చేయాలని ఆయన తెలిపాడు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికపూడి గాంధీ , హైదర్ నగర్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు,డాక్టర్ లీడర్ నరసి ంహారెడ్డి, చుండి అనంతయ్య , మొదలైన వారు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో నందమూరి అభిమానులు ,శ్రేయభిలాషులు, మిత్రులు, నాయకులు, కార్యకర్తలు, కాలనీవాసులు తదితరులున్నారు.

## కంఠమమహేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి పీఏసీఎస్ చైర్మన్ కౌడగాని ఆర్థిక సహాయం



**వర్దన్నపేట,18జనవరి,టైమ్స్ ఆఫ్ వార్త:**

శ్రీ కంఠమమహేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి వర్దన్నపేట పీఏసీఎస్ చైర్మన్ కౌడగాని రాజేష్ ఖన్నా ఆర్థిక సహాయం అందజేశారు. శనివారం మండలంలోని కొత్తపల్లి గ్రామంలోని రాజేష్ ఖన్నా నివాసంలో ఇల్లంద గౌడ సంఘం ప్రతినిధులు రాజేష్ ఖన్నాను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గౌడ సంఘం ప్రతినిధులు పీఏసీఎస్ చైర్మన్ కౌడగాని రాజేష్ ఖన్నాను ఇల్లంద గ్రామంలోని గౌడల ఇలవేల్పు అయిన శ్రీ కంఠమమహేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి సహకరించాలని కోరగా సుముఖత వ్యక్తం చేస్తూ పది వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు సమ్మెట సూరి, కత్తి వేణు కుమార్, గడ్డం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



**యాదగిరిగుట్ట మండలం లో రైతు భరోసా, రేషన్ కార్డుల వెరిఫికేషన్ బృందం సభ్యులతో సమావేశం నిర్వహించిన రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి



జనరల్ న్యూస్
GENERAL NEWS

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

ఆదివారం,
19-01-2025




## బోల్డ్ కన్ననా్‌గా అలరిస్తున్న ఏస్




'మక్కల్ సెల్వన్' విజయ్ సేతుపతి లీడ్ రోల్ నటిస్తున్న 'ఏస్' స్పెషల్ గ్లింప్స్ విడుదలైంది. అరుముగకుమార్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో రుక్మిణి వసంత్, యోగి బాబు, బి.ఎస్. అవినాష్, దివ్య పిళ్లై, బబ్లు, రాజ్ కుమార్ కీలక పాత్రల్లో నటించారు. కరణ్ భగత్ రౌత్ అద్భుతమైన సినిమాటోగ్రఫీ, జస్టిన్ ప్రభాకరన్ పవర్‌ఫుల్ మ్యూజిక్‌తో 'ఏస్' గ్రేట్ కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా ఉంటుందని హామీ ఇచ్చింది. 7సిఎస్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై అరుముగకుమార్ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. సినిమా టైటిల్ టీజర్ విడుదలైన వెంటనే సంచలనం సృష్టించింది, మిలియన్ల వ్యూస్ సంపాదించి రికార్డులు సృష్టించింది. ఇప్పుడు విజయ్ సేతుపతి పుట్టినరోజు సందర్భంగా, టీం ఈ ప్రత్యేక గ్లింప్స్‌ను విడుదల చేసింది. ఈ గ్లింప్స్‌లో విజయ్ సేతుపతి 'బోల్డ్ కన్నన్'గా సాంప్రదాయ తమిళ దుస్తులు ధరించి, మలేషియాలోని విమానాశ్రయంలో డైనమిక్ గా నడుస్తూ, హై-ఆక్టేన్ యాక్షన్ సన్నివేశాలలో పాల్గొంటూ, ఫెస్టివల్‌లో డ్యాన్స్ చేస్తూ కనిపించడం అలరించింది.

# ఛాంపియన్స్ ట్రోఫీకి భారత జట్టు ఎంపిక

## వైస్ కెప్టెన్‌గా గిల్

ప్రతిష్ఠాత్మకమైన ఛాంపియన్స్ ట్రోఫీ వన్డే టోర్నమెంట్‌లో పాల్గొనే టీమిండియాను శనివారం ప్రకటించారు. గాయంతో చాలా కాలంగా టీమిండియాకు దూరంగా ఉన్న సీనియర్ ఫాస్ట్ బౌలర్ మహ్మద్ షమికి జట్టులో చోటు కల్పించారు. యువ ఆటగాడు శుభ్‌మన్ గిల్‌కు ప్రమోషన్ లభించింది. ఈ టోర్నీలో పాల్గొనే జట్టుకు గిల్ వైస్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. గతంలో ఈ బాధ్యతలను నిర్వర్తించిన హార్దిక్ పాండ్య, బుమ్రాలను కాదని గిల్‌ను వైస్ కెప్టెన్‌గా నియమించడం ప్రాధాన్యత సంతరించుకుంది. రోహిత్ శర్మకు కెప్టెన్సీ బాధ్యతలను అప్పగించారు. హైదరాబాద్ స్టయిలీష్ బౌలర్ మహ్మద్ సిరాజ్‌కు జట్టులో స్థానం లభించలేదు. అంతేగాక సూర్యకుమార్ యాదవ్, సంజు శాంసన్ తదితరులకు చోటు కల్పించలేదు. నలుగురు స్పెషలిస్ట్ ఆల్‌రౌండర్లను జట్టులోకి తీసుకున్నారు. హార్దిక్, అక్షర్, సుందర్, జడేజాల రూపంలో ఆల్‌రౌండర్లకు జట్టులో స్థానం దక్కింది. ఇక ఫాస్ట్ బౌలింగ్ బాధ్యతలను షమితో పాటు బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్ మోయనున్నారు.

రిషబ్ పంత్ వికెట్ కీపర్‌గా ఎంపికయ్యాడు. కెఎల్ రాహుల్‌కు కూడా జట్టులో స్థానం లభించింది. శ్రేయస్ అయ్యర్ కూడా జట్టుకు ఎంపికయ్యాడు. సీనియర్‌ఆటగాడు విరాట్ కోహ్లికి ఊహించినట్టు మరో అవకాశం దక్కింది. ఫిట్‌నెస్ ఇబ్బందులను ఎదుర్కొంటున్న షమి, బుమ్రాలను కూడా జట్టులోకి తీసుకోవడం గమనార్హం. కెప్టెన్ రోహిత్‌తో కలిసి యువ ఆటగాడు యశస్వి జైస్వాల్ ఇన్నింగ్స్‌ను ప్రారంభించనున్నాడు.



కాగా, ఫిబ్రవరి 19 నుంచి పాకిస్థాన్ వేదికగా ఛాంపియన్స్ జరుగనుంది. అయితే భారత్ ఆడే మ్యాచ్‌లను యుఎఇలో నిర్వహించనున్నారు. మిగిలిన మ్యాచ్‌లన్నీ పాక్‌లోనే జరుగుతాయి. ఇక సొంత గడ్డపై ఇంగ్లండ్‌తో జరిగే మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో కూడా ఇదే జట్టు బరిలోకి దిగనుంది. ఫిబ్రవరి ఆరు నుంచి 12 వరకు భారత్‌లో వన్డే సిరీస్ జరుగనుంది. ఇదిలావుంటే జట్టు వివరాలను కెప్టెన్ రోహిత్‌తో పాటు చీఫ్ సెలెక్టర్ అజిత్ అగర్కార్ ప్రెస్ కాన్ఫరెన్స్‌లో వెల్లడించారు.

### జట్టు వివరాలు:


రోహిత్ శర్మ (కెప్టెన్),శుభ్‌మన్ గిల్ (వైస్ కెప్టెన్), యశస్వి జైస్వాల్, విరాట్ కోహ్లి, కెఎల్ రాహుల్, రిషబ్ పంత్ (వికెట్ కీపర్), శ్రేయస్ అయ్యర్, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్, హార్దిక్ పాండ్య, అర్ష్‌దీప్ సింగ్, మహ్మద్ షమి, కుల్దీప్ యాదవ్.

## 900 సిక్సర్ల క్లబ్ లో పోలార్డ్..



హైదరాబాద్: వెస్టిండీస్ మాజీ క్రికెటర్ కీరన్ పొలార్డ్ మరో క్రికెట్ మైలురాయిని సాధించాడు. టీ20 క్రికెట్ హిస్టరీలో 900 సిక్సర్లు బాదిన రెండవ ఆటగాడిగా నిలిచాడు. ఇంటర్నేషనల్ లీగ్ టీ20లో ఎంఐ ఎమిరేట్స్ జట్టుకు ఆడుతున్న పొలార్డ్ డెసెర్ట్ వైపర్స్‌తో గురువారం జరిగిన మ్యాచ్‌లో చెలరేగి ఆడాడు. 23 బంతులు ఎదుర్కొని 36 పరుగులు సాధించాడు. ఇందులో రెండు ఫోర్లు, మూడు సిక్సర్లు ఉన్నాయి. ఈ మూడు సిక్సర్లతో కలుపుకొని టీ20 క్రికెట్‌లో అతడి సిక్సర్ల సంఖ్య 900 దాటింది. దుబాయ్‌లోని దుబాయ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్‌లో ఇన్నింగ్స్ 19వ ఓవర్‌లో లూకీ ఫెర్గూసన్ బౌలింగ్‌లో భారీ సిక్సర్ కొట్టి 900వ సిక్సర్‌ను సాధించాడు

# ఎస్‌టీటీ డేటా సెంటర్



(మొదటి పేజీ తరువాయి)..

హైదరాబాద్‌లో రూ.3500 కోట్ల పెట్టుబడితో నిర్మించేందుకు సిద్ధంగా ఉన్నట్టు ప్రకటించారు. ఈమేరకు.. సీఎం రేవంత్ సమక్షంలో పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, సంస్థ బ్రూనో లోపెజ్ ఎంవోయూపై సంతకాలు చేశారు. డేటా సెంటర్ల నిర్వహణలో అంతర్జాతీయ ఖ్యాతి గడించిన ఎస్టీ టెలీమీడియాకు ఇప్పటికే చైనా, యుకే, జర్మనీ, జపాన్, దక్షిణ కొరియా, థాయ్‌లాండ్, మలేసియా, ఫిలిప్పీన్స్‌లో డేటా సెంటర్లు ఉన్నాయి. భారత్‌లోనూ హైదరాబాద్‌లోని హైటెక్‌సిటీలో 8 మెగావాట్ల డేటా సెంటర్‌తోపాటు 10 నగరాల్లో డేటా సెంటర్లను కలిగి ఉంది. ముచ్చర్లలో నిర్మించబోయే డేటా సెంటర్ దేశంలోనే అతిపెద్ద సెంటర్లలో ఒకటిగా ఉంటుందని.. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా దాని సామర్థ్యాన్ని పెంచుతామని కంపెనీ వెల్లడించింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. త్వరలోనే హైదరాబాద్ డేటా సెంటర్లకు రాజధానిగా అవతరిస్తుందని అన్నారు. తెలంగాణ ప్రభుత్వంతో కలిసి పని చేయటం గౌరవంగా ఉందని బ్రూనో లోపెజ్ పేర్కొన్నారు. మౌలిక సదుపాయాలతో పాటు తెలంగాణ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రగతిశీల విధానాలు సాంకేతిక ఆవిష్కరణలను ప్రోత్సహించే విధంగా ఉన్నాయని కొనియాడారు. ఇక.. ప్రపంచానికి హైదరాబాద్ డేటా సెంటర్ల హబ్‌గా మారుతుందని ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు ధీమా వ్యక్తం చేశారు. ప్రపంచవ్యాప్తంగా ఏఐ ఆధారిత రంగాల్లో వస్తున్న వినూత్న మార్పుల్లో హైదరాబాద్ ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు.

### పరస్పర సహకారం..

సింగపూర్‌లో పర్యటిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ప్రతినిధుల బృందం శనివారం ఆ దేశ వాణిజ్య, పర్యావరణ మంత్రి గ్రేస్ ఫు హైయిన్‌తో భేటీ అయింది. రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అపారమైన అవకాశాల గురించి వివరించగా.. ప్రభుత్వానికి సహకారంపై ఆమె సానుకూలంగా స్పందించారు. తెలంగాణ రైజింగ్ లక్ష్య సాధనలో పాలుపంచుకోవాలన్న రాష్ట్ర ప్రభుత్వ ఆహ్వానాన్ని పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. ఫ్యూచర్ సిటీ, మూసీ పునరుజ్జీవన ప్రాజెక్ట్, నీటి వనరుల నిర్వహణ, తెలంగాణ ఎంచుకున్న సుస్థిర వృద్ధి ప్రణాళికలపై ఆమె ఆసక్తి ప్రదర్శించారు. పలు ప్రాజెక్టుల్లో పరస్పరం కలిసి పని చేసేందుకు అంగీకరించారు.

### పారిశ్రామికవేత్తలతో..

తెలంగాణలో భారీ వ్యాపార అవకాశాలున్న సెమీ కండక్టర్ల రంగంలో పెట్టుబడులు పెట్టాలని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సింగపూర్ పారిశ్రామికవేత్తలను కోరారు. తెలంగాణలో అందుబాటులో ఉన్న ఆధునిక మౌలిక సదుపాయాలు, పారిశ్రామిక అనుకూల విధానాల గురించి తెలిపేందుకు శనివారం ఆయన సెమీకండక్టర్ పరిశ్రమ అసోసియేషన్ (ఎస్ఎస్ఐఏ)తో ప్రత్యేక రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ భేటీలో ఎస్ఎస్ఐఏ చైర్మన్ బ్రియాన్ టాన్, వైస్ చైర్మన్ టాన్ యూ కాంగ్, సెక్రటరీ సి.ఎస.చుహ తదితర ప్రతినిధులు పాల్గొన్నారు. రాష్ట్రంలో సెమీకండక్టర్ల రంగంలో పెట్టుబడులకు ఆసక్తి ప్రదర్శించారు. ఈ ఏడాది చివర్లో సింగపూర్ నుంచి తమ ప్రతినిధుల బృందం హైదరాబాద్‌ను సందర్శించి, పరిశీలన జరుపుతుందని వారు తెలిపారు.

## ఇది ప్రభుత్వం చేసిన హత్య

### రుణమాఫీ, రైతు భరోసా అందకనే దేవ్‌రావు ఆత్మహత్య

### బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్

### ఆత్మహత్యలు వద్దంటూ రైతన్నలకు విజ్ఞప్తి



హైదరాబాద్: కాంగ్రెస్ సర్కారు రుణమాఫీ చేయకపోవడంతో ఆదిలాబాద్ జిల్లా బేల మండలం సైదుపూర్‌కు చెందిన జాదవ్ దేవరావు అనే రైతు ఆత్మహత్య చేసుకోవడం అత్యంత బాధాకరం అని బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. తన పేరిట రుణం ఉన్న బ్యాంకులోనే పురుగుల మందు తాగి బలన్మరణానికి పాల్పడ్డాడంటే, రుణభారం ఎంత మానసిక వేదనకు గురిచేసిందో అర్థమవుతోందన్నారు. అన్నదాత నిండు జీవితం బలికావడానికి ప్రభుత్వం రుణమాఫీ పేరిట చేసిన మహా మోసంతో పా టు రైతు వ్యతిరేక విధానాలే కారణమన్నారు. అ ప్పులు తీరక అన్నదాతలు బలవన్మరణాలకు పా ల్పడుతున్నా కాంగ్రెస్ సర్కారులో ఏమాత్రం చల నం లేదన్నారు. అధికారంలోకి రాగానే రైతులందరికీ 2లక్షల రుణమాఫీ చేస్తానని ముఖ్యమంత్రి మాట తప్పడం, రైతు భరోసా ఎత్తకొట్టడం వల్లే దేవరావు బలయ్యారని, ఇది ఆత్మహత్య కానే కాదు.. ముమ్మాటికీ రేవంత్ సర్కారు చేసిన హత్యగానే తెలంగాణ రైతాంగం భావిస్తుందని పేర్కొన్నారు. దేవరావు మరణానికి కారణమైన ఈ ప్రభుత్వంపై హత్యానేరం కింద కేసు నమోదు చేయాలని పేర్కొన్నారు. రైతు కుటుంబానికి రూ.20 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించి, ఆ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఒకప్పుడు సాగులో, పంట దిగుబడిలో నెంబర్ వన్‌గా ఉన్న తెలంగాణ, ఇప్పుడు అన్నదాతల ఆత్మహత్యల్లో దేశంలోనే నంబర్ వన్‌గా ఉండటం కాంగ్రెస్ సర్కారు చేతకానితనానికి నిలువెత్తు నిదర్శనమని వ్యాఖ్యానించారు.

# 'వీరమల్లు మాట చెప్తే వినాలి'..

పవన్ కళ్యాణ్ హీరోగా నటిస్తున్న చిత్రం 'హరి హర వీరమల్లు పార్ట్-1 స్వార్డ్ వర్సెస్ స్పిరిట్'. నిర్మాత ఎ.ఎం.రత్నం సమర్పణలో మెగా సూర్య ప్రొడక్షన్స్ పతాకంపై ఎ.దయాకర్‌రావు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఎం.ఎం. కీరవాణి సంగీతం అందిస్తున్నారు. తాజాగా ఈ చిత్రం నుంచి 'మాట వినాలి' అంటూ సాగే మొదటి గీతాన్ని నిర్మాతలు రిలీజ్ చేశారు. ఈ పాటను స్వయంగా పవన్ కళ్యాణ్ ఆలపించడం విశేషం. సంగీత ప్రియులను మంత్రముగ్ధులను చేసే 'మాట వినాలి' లిరికల్ వీడియోతో 'హరి హర వీర మల్లు' సంగీత ప్రయాణం మొదలైంది. 'వినాలి, వీరమల్లు మాట చెప్తే వినాలి' అంటూ తెలంగాణ మాండలికంలో పవన్ కళ్యాణ్ చెప్పే హృద్యమైన పంక్తులతో పాట ప్రారంభమైన తీరు అమోఘం. అందరూ పాడుకునేలా అర్థవంతమైన పంక్తులు, శక్తివంతమైన జానపద బీట్‌లతో 'మాట వినాలి' గీతం మనోహరంగా ఉంది. పెంచల్ దాస్ అందించిన సాహిత్యం లోతైన భావాన్ని కలిగి ఉంది. మంచి మాటలను వినడం, వాటి నుండి వచ్చే జ్ఞానం ప్రాముఖ్యతను తెలియజేస్తూ అద్భుతమైన సందేశంతో ఈ పాట సాహిత్యం నడిచింది. ప్రతి వాక్యం విలువైన జీవిత పాఠాలను అందిస్తుంది. జీవితంలో సానుకూలత, ధర్మాన్ని స్వీకరించడానికి శ్రోతలను ప్రోత్సహిస్తుంది. ఇక పవన్ కళ్యాణ్ గ్రేస్ ఫుల్ డ్యాన్స్‌లు పాట విడుదలైన కొద్ది నిమిషాల్లోనే సామాజిక మాధ్యమాల్లో సంచలనంగా మారాయి. ఎం.ఎం. కీరవాణి స్వరపరిచిన ఈ మనోహరమైన, ఆకర్షణీయమైన గీతం సంగీత ప్రియుల హృదయాల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకునేలా ఉంది. ఈ చిత్రానికి జ్యోతి కృష్ణ, క్రిష్ జాగర్లమూడి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమా చిత్రీకరణ తుది దశలో ఉంది. మార్చి 28న విడుదలకు సన్నాహాలు చేస్తున్నారు.

అటవీ నేపథ్యంలో చిత్రీకరించిన ఈ పాట విజువల్స్ ఆకట్టుకున్నాయి. ఈ చిత్రం పాన్ ఇండియా స్థాయిలో ఐదు భాషల్లో అలరించనుంది. ఈ క్రమంలో మొదటి గీతాన్ని తెలుగులో 'మాట వినాలి', తమిళంలో 'కెక్కనుం గురువే', మలయాళంలో 'కేల్క్కనం గురువే', కన్నడలో 'మాతు కేలయ్యా', హిందీలో 'బాత్ నిరాలి'గా విడుదల చేశారు.



కీరవాణి అద్భుతమైన స్వరకల్పనకు తెలుగులో పెంచల్ దాస్, తమిళంలో పి.ఎ. విజయ్, మలయాళంలో మంకొంబు గోపాలకృష్ణన్, కన్నడలో ఆజాద్ వరదరాజ్, హిందీలో అబ్బాస్ టైరేవాలా సాహిత్యం అందించారు.